# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 21, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు








## మేడారానికి 23న

# సీఎం రాక..?

2లో

**జాతర పనులపై మేడారంలో సమీక్షించనున్న సీఎం**

**అభివృద్ధి ప్రణాళికపై ముగిసిన సీఎం సమీక్ష**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : సీఎం రేవంత్ రెడ్డి మేడారం పర్యటన సెప్టెంబర్ 23న ఖరారయ్యింది.ఈ నెలలో రెండుసార్లు మేడారంలో సీఎం పర్యటన వాయిదా పడిన సంగతి తెలిసిందే. మేడారం మహా జాతర అభివృద్ధిపై ఇప్పటికీ క్షేత్రస్థాయిలో పలు సమీక్షలు జరిపారు. జాతర ప్రాంగణం అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో పర్యటించి సమ్మక్క సారలమ్మ పూజారులను సంప్రదించి, ఆదివాసి ఆచారాలు సాంప్రదాయాలకి అనుగుణంగా సీఎం మేడారం ఆలయ అభివృద్ధి పై ప్రకటన చేయమన్నారు.

## ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ...

## ఓరుగల్లు గడ్డ మీద...




2లో

# బతుకమ్మ సంబురాలు

**ఆరంభ వేడుకల్లో పాల్గొననున్న మంత్రులు జూపల్లి, కొండా సురేఖ, సీతక్క**

## నేను మళ్ళీ పోటీ చేసేది లేదు



**ఎమ్మెల్యే కడియం శ్రీహరి** 2లో

- నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే..
- అభివృద్ధి కొంత మంది కళ్ళకు కనిపించడం..
- వ్యక్తి గత విమర్శలతో నీచ స్థాయికి దిగజారుతున్నారు...
- సంస్కారహీనంగా మాట్లాడే మాటలను ప్రజలు హర్షించరు...
- 21నెలలలో 1026కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చా...
- రానున్న 3ఏళ్లలో మరో 2వేల కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువస్తా...
- రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలందరూ కలసిరావాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపు

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త : స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రాలలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మండలానికి సంబందించిన 34మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 34లక్షల 03వేల 944రూపాయల విలువగల చెక్కులను, 38మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 15లక్షల 47వేల 500 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. కొంత మంది రాజకీయంగా మాట్లాడకుండా వ్యక్తి గత విమర్శలు చేస్తూ అత్యంత నీచ స్థాయికి దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాంటి వారి వల్ల ప్రస్తుత రాజకీయాలు భ్రష్టు పడుతున్నాయని అన్నారు.



2లో

## సీఎం దృష్టికి కార్మిక సమస్యలు

వివరించిన సిపిఐ ఎమ్మెల్యే, ఏఐటీయూసీ నాయకులు

## నేడు హన్మకొండలో కాకతీయ నృత్య నాటకోత్సవం...



**ముఖ్య అతిథిగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

2లో

# నేను మళ్ళీ పోటీ చేసేది లేదు : కడియం

మొదటిపేజీ తరువాయి

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో 100పడకల ఆస్పత్రి నిర్మాణం జరగడం లేదా...., ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజన్ ఆఫీస్ నిర్మాణం జరగడం లేదా...., ఘనపూర్ నుండి నవాబ్ పేట ప్రధాన కాలువ సిసి లైనింగ్ పనులు జరగడం లేదా...., గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరగడం లేదా...., గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం జరగడం లేదా... ఇవేవి వారి కళ్ళకు కనిపించడం లేదని ఆరోపించారు. నేను తప్పుడు పనులు చేయనని ఎవరి దగ్గరతల వంచనని స్పష్టం చేశారు. మళ్ళీ ఎమ్మెల్యే గా పోటీ చేసేది లేదని నాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని అన్నారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కలిసిరావాలని కోరారు.నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి, నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని వెల్లడించారు. 21నెలలోనే 1026కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చానని, ఆ అభివృద్ధి పనుల వివరాలను ప్రజల ముందు పెట్టానని అందులో ఏ ఒక్కటి తప్పని నిరూపించిన దానికి పూర్తి బాధ్యత నాదేనని తెలిపారు. ఈ 1026కోట్ల అభివృద్ధి నిధులు కేవలం జనవరి 2024 నుండి ఇప్పటి వరకు మంజూరు అయినవి మాత్రమే నని తెలిపారు. ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం 3ఏళ్ళు ఉంటుందని, రానున్న 3ఏళ్లలో మరో 2వేల కోట్ల అభివృద్ధి నిధులు తీసుకు వస్తానని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి ఉన్న చెడ్డ పేరును తొలగించి అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గంగా పేరు తెస్తానని వెల్లడించారు. వినూత్న సంక్షేమ పథకాల అమలుతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రంలో నిరుపేద ప్రజల కష్ట సుఖాలలో పలుపంచుకుంటూ ముందుకు వెళ్తుందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు పెళ్లి చేసిన వెంటనే దరఖాస్తు చేసుకుంటే 2నెలల్లో చెక్కు అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దేశంలో ఎక్కడా లేని సంక్షేమపథకాలు అమలుచేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు, పేద ప్రజలకు సన్న బియ్యంతో కడుపు నిండుతోందని, 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ జరిగింది. రైతు భరోసా అందుతోందని తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, గ్రామ గ్రామాన సిసి రోడ్ల నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో, తహసీల్దార్, ఎంపీడీవో, ఏవో, ఇతర అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మేడారానికి 23న సీఎం రాక..?

మొదటిపేజీ తరువాయి

మేడారం సమ్మక్క సారలమ్మ గిరిజపూజారుల సూచనల మేరకు వారి ఆమోదంతోమేడారం మాస్టర్ ప్లాన్, గద్దెల అభివృద్ధి డిజైన్లను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విడుదల చేయనున్నారు.ఈ క్రమంలో మేడారం జాతర పనులకు సంబంధించి టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.పూజారులు కోరిన విధంగా ప్రస్తుతం ఉన్న ఆలయ ఆవరణను మరింత విస్తరించాలని ఆశిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రస్తుతం ఉన్న గద్దెలను యథాతథంగా ఉంచి,గిరిజన సంప్రదాయాలను తప్పకుండా గౌరవించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణంలో గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా స్వాగత తోరణం డిజైన్లు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.ఆలయం పరిసర ప్రాంతాల్లో ఆ ప్రాంత సంప్రదాయ వృక్షాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్న అధికారులకు సూచించారు. 23వ తారీకు సీఎం పర్యటనలో గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, దేవాదాయ శాఖ మంత్రి, మంత్రి సీతక్క, వివిధ శాఖల అధికారులతో మేడారం మహా జాతర పనులపై మేడారంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేయనున్నారు.



# బతుకమ్మకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

## బతుకమ్మ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హన్మకొండ టౌన్, ప్రభాతవార్త :** హనుమకొండ చారిత్రక వేయి స్తంభాల ఆలయం వద్ద రాష్ట్రస్థాయి బతుకమ్మ వేడుకల ప్రారంభోత్సవ ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద చేస్తున్న ఏర్పాట్లను మున్సిపల్, పోలీస్, విద్యుత్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డిసిపి షేక్ సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి వివిధ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేసి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుద్దీపాలను అమర్చాలని, తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. బతుకమ్మ ఉత్సవంలో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొంటారు కాబట్టి మహిళా పోలీసులు ఎక్కువ సంఖ్యలో బందోబస్తులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఏసీపీ నరసిం హారావు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బ్యాంకుకు కన్నం వేసిన బ్యాంకు మేనేజర్

**ధర్మసాగర్ సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):**

కంచే చేను మేసిన విధంగా సొంత బ్యాంకులో అందులో పని చేసే ఉన్నతాధికారి కన్నం వేసిన ఘటన ధర్మసాగర్ మండలంలో జరిగింది. వివరాల్లోకి వెళితే ధర్మసాగర్ మండలంలోని ముప్పారము గ్రామములో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు ను బ్యాంకు పై అధికారులు తనిఖీలు చేయగా ముప్పారము బ్రాంచ్ లో మేనేజర్ గా పని చేస్తున్న ఆర్కల సురేష్ అనే వ్యక్తి తన కుటుంబ సభ్యుల పేరు మీద అదే బ్రాంచ్ లో అకౌంట్ ఓపెన్ చేసి ఎటువంటి బంగారు ఆభరణాలు తనఖా పెట్టకుండానే నకిలీ పత్రాలు సృష్టించి సుమారు 73 లక్షల రూపాయలు గోల్డ్ లోన్ తీసుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడినట్టు తెలియగా అట్టి విషయము మీద బ్యాంకు అధికారులు ఇచ్చిన దరఖాస్తు మేరకు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ లో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# సీఎం దృష్టికి కార్మిక సమస్యలు

## వివరించిన సిపిఐ ఎమ్మెల్యే, ఏఐటీయూసీ నాయకులు

**భూపాలపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** గత వారం రోజులుగా సింగరేణి వ్యాప్తంగా ఏఐటియూసి నాయకత్వం గనుల మీద చేసిన విస్తృత ప్రచారం 19వ తారీఖున సంస్థలోని అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాలు డిపార్ట్మెంట్ల ముందు జరిగిన ఆందోళనలు ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రభుత్వం దృష్టికి వచ్చాయి..సింగరేణి వ్యాప్తంగా నెలకొన్న అసంతృప్తి దావానలంలో బయటపడింది మరోసారి దీర్ఘకాలం పాటు సమ్మె జరిగే అవకాశం ఉందని దానివల్ల సంస్థ నష్టపోవడమే కాక ప్రభుత్వానికి తీవ్రమైన అప్రతిష్ట కలిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు సమాచారం ఇచ్చాయి. అందువల్ల వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యే మరియు యూనియన్ గౌరవ అధ్యక్షులు స్ట్రక్చర్ కమిటీ సభ్యులైన కూనంనేని సాంబశివరావు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి )అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య ,కొరిమి రాజ్ కుమార్ ను హైదరాబాద్ పిలిచారు. ముఖ్యమంత్రిని కలిసిన సిపిఐ ఎమ్మెల్యే సాంబశివరావు, సీతారామయ్య, రాజ్ కుమార్ ఆరు ప్రధాన అంశాల మీద ముఖ్యమంత్రి గారికి మెమోరాండం ఇచ్చారు. వాస్తవ లాభాల్లో 35 వాటా ఇవ్వాలని, స్వంత ఇంటి పథకం అమలు చేయాలనీ, మెడికల్ బోర్డు ఏర్పాటుచేయాలనీ అందరిని అన్ ఫిట్ చేసి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, మారుపేర్ల సమస్య విషయంలో అడ్వకేట్ జనరల్ న్యాయ సలహా త్వరగా ఇచ్చేట్లు ఆదేశాలి వ్వాలని,ఇన్కమ్ టాక్స్ విషయంలో రిటైర్ చేసిన వాటిని కార్మికులకు రిఫండ్ చేయాలనీ,నూతన బొగ్గుగనులు వచ్చేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి ఆదేశించి, కోయగూడెం 3,సత్తుపల్లి 3,తాడిచర్ల 2 బ్లాకులను సింగరేణికే వచ్చేవిధంగా తగు చొరవ తీసుకోవాలని.పై అంశాలు పరిష్కరించాలని కోరడం జరిగింది. పై సమస్యలపై యాజమాన్యానికి ఉత్తర్వులు పంపించి దసరా తరువాత సంబంధిత మంత్రులు , యాజమాన్యం మరియు గుర్తింపు సంఘాన్ని కూర్చండపెట్టి తగు నిర్ణయం తీసుకుంటానని చెప్పడం జరిగింది. లాభాల వాటా విషయంలో యాజమాన్యం మీరు చర్చించుకొని సంబంధిత మంత్రిగారిని కలిసి తగు నిర్ణయం తీసుకోమని ఆదేశాలు ఇస్తానని తెలియచేయడం జరిగింది. స్పందించిన ముఖ్యమంత్రికి యూనియన్ తరుపున కృతజ్ఞతలు తెలుపుచున్నాము.



## ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ...

# ఓరుగల్లు గడ్డ మీద...

## నేటి నుంచే (ఆదివారం) బతుకమ్మ సంబురాలు ఆరంభ వేడుకల్లో పాల్గొననున్న మంత్రులు జూపల్లి, కొండా సురేఖ, సీతక్క రాష్ట్ర మహిళలకు చిన్న బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు : మంత్రి సురేఖ.

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త :** ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ... ఓరుగల్లు గడ్డ మీద నేటి(ఆదివారం) నుంచి బతుకమ్మ సంబురాలు షురూ కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలు వరంగల్ పట్టణంలోని వెయ్యి స్తంభాల గుడిలో ప్రారంభం అవనున్నాయి. అయితే, ఆరంభ వేడుకల్లో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసి... రాష్ట్ర మహిళలకు చిన్న బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఈ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. సకల జనులు, సబ్బండ వర్ణాలు కలిసి ఐక్యత స్ఫూర్తిని చాటేలా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు రూపొందించడన్నారు. చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేసిందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఇదే విషయమై ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ప్రకృతి తో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగ విశ్వవ్యాప్తంగా చాటుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# రామప్పను సందర్శించిన విదేశీయులు

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శనివారం విదేశీయులు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమా శంకర్ లు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయ చరిత్ర శిల్పకళ నైపుణ్యం, విశిష్టత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శిక్షణలో భాగంగా హైదరాబాద్ లోని మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న మీడియా ప్రతినిధులు, అధికారులు శిక్షణలో భాగంగా ఇరాక్, పాలస్తీనా, అర్మేనియా, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్, శ్రీలంక, వియత్నాం, థాయిలాండ్, ఈజిప్ట్, దక్షిణ సూడాన్, జిబౌటి, ఉగాండా, టాంజా నియా, కెన్యా, కోట్ డివోయిర్, గాంబియా, లైబీరియా, ఘనా, మొజాంబిక్, జాంబియా, నమీబియా, మారిషస్, క్యూబా, డొమినికన్ రిపబ్లిక్ మరియు సురినామ్ వంటి 25 దేశాల నుండి 30 మంది మీడియా ప్రతినిధులు, అధికారులు రామప్పను సందర్శించామని, ఇక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా ఉందని, శిల్పకళా నైపుణ్యం అద్భుతంగా ఉందని, నీటిలో తేలియాడే ఇటుక అద్భుతమని అన్నారు. అనంతరం రామప్ప చెరువు ను సందర్శించి ప్రకృతి అందాలను తిలకించారు. వారి వెంట ఎంసీహెచ్ ఆర్ డీ అధికారులు సురేష్, రాకేష్, ట్రైనీ ఎస్సై, ఏఎస్సై సాంబరావు, పోలీస్, రెవెన్యూ, దేవాదాయ, టూరిజం, పురావస్తు శాఖల సిబ్బందిలు ఉన్నారు.

## నేడు హన్మకొండలో

# కాకతీయ నృత్య నాటకోత్సవం...

### ముఖ్య అతిథిగా మల్లు భట్టి....

**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 20.తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో నేడు, సోమవారం కాకతీయ నృత్య నాటక ప్రదర్శన జరగనున్నట్లు తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ ఆచార్య అలేఖ్య పుంజాల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం రోజున మధ్యాహ్నం మూడు గంటలకు చాకలి ఐలమ్మ నృత్య నాటక ప్రదర్శన, సోమవారం సాయంత్రం 6 గంటలకు రాని రుద్రమ నాటక ప్రదర్శన జరగనున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి ప్రదర్శనకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు వ్యవహరించనున్నారు. గౌరవ అతిథులుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, ధనసరి సీతక్క ఎమ్మెల్సీ లు బండ ప్రకాష్, బసవరాజ్ సారయ్య, ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి, మేయర్ గుండు సుధారాణి పాల్గొననున్నారు.

# ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నైపుణ్యాల శిక్షణ కార్యక్రమం ముగింపు

**ఎడ్యుకేషన్ కేయు సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త) :**
ఐ సి టి అకాడమీ ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 15 రోజుల టెక్నికల్ స్కిల్స్ సాఫ్ట్ స్కిల్స్ మీద




జరిగిన ట్రైనింగ్ ప్రోగ్రాం ముగిసిందని ముగింపు కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం విచ్చేసి మాట్లాడుతూ నైపుణ్యాల వలన ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జ్యోతి మాట్లాడుతూ అనేక మంది విద్యార్థులు శిక్షణలో నైపుణ్యాలు పొందారని తెలిపారు. 15 రోజుల పాటు జరిగిన కార్యక్రమం శనివారం తో ముగిసిందని డాక్టర్ జితేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎస్.ఎం రెహమాన్ డాక్టర్ ఎస్ స్వామి, డాక్టర్ సునీత డాక్టర్ మయూరి శ్రీవాత్సవ, డాక్టర్ సాయి శరణ్, బి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# శ్రీనివాస్ తిపిరిసెట్టికి గౌరవ డాక్టరేట్

**సెప్టెంబర్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**
శుక్రవారం న్యూఢిల్లీకి చెందిన ప్రపంచ సంప్రదాయ మరియు పరియావరణ పరిరక్షణ సేవా సంస్థ ( వి సి ఎ ఈపీసీ)వారు శ్రీనివాస్ తిపిరిసెట్టికి గౌరవ డాక్టరేట్ అవార్డు ఇవ్వడం జరిగింది. ఇట్టి అవార్డు నేడు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ప్రపంచ సంప్రదాయ మరియు పరియావరణ పరిరక్షణ సేవా సంస్థ,( వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కమిషన్ ) వి సి ఎ ఈపీసీ ద్వారా ప్రతి సంవత్సరంసామాజిక సేవా రంగాల్లో సేవా దృక్పథంతో కార్యక్రమాలు చేయు వివిధ సామాజిక ఉద్యమ నాయకుల సమాచారం సేకరించి అట్టి సామాజిక ఉద్యమ నాయకులకు సమాచారం ఇచ్చి ఉద్యమకారులు పూర్తి వివరాలు సంస్థ నియమాల ప్రకారం పంపమని కోరుతారు. ఇలా పలు విభాగాల నుండి దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ సామాజిక ఉద్యమ నాయకులు పంపిన దరఖాస్తులను పరిశీలన చేసి సంస్థ నియమాల ప్రకారం సేవలు చేసిన సామాజిక ఉద్యమకారులకు సంస్థ ద్వారా ఇట్టి గౌరవ డాక్టరేట్స్ అవార్డును ప్రకటించటం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంలో తెలంగాణ రాష్ట్రము నుండి శ్రీనివాస్ తాను చేసిన సేవలు ఆధారాలతో సంస్థకు దరఖాస్తూ చేయడం జరిగింది. అట్టి దరఖాస్తును పరిశీలన చేసిన సం2025 సంవత్సరమునకు తెలంగాణ రాష్ట్రము నుండి శ్రీనివాస్ తిపిరిసెట్టి గత 25 సంవత్సరముల నుండి వివిధ సామాజిక రంగాల్లో చేసిన సామాజిక సేవలు గుర్తించి అట్టి సేవలు సంస్థ నియమాలకు అనుకూలంగా ఉన్నందున ఇట్టి గౌరవ డాక్టరేట్ అవార్డు 2025ను ఇస్తున్నట్టు 28 ఆగస్టు 2025 రోజు ప్రకటించడం జరిగింది. ఇట్టి సమాచారం శ్రీనివాస్ తిపిరిసెట్టికి ఇచ్చి నేరుగా న్యూ ఢిల్లీ రావాలసిందిగా కోరారు. సమయ భావం వల్ల సంస్థ కార్యాలయం వెళ్లలేని వారికి నేరుగా పోస్ట్ ద్వారా తమ నివాసానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ తిపిరిసెట్టి మాట్లాడుతూ గత 25 ఏండ్లుగా చేసిన సామాజిక సేవను గుర్తించి గౌరవ డాక్టరేట్ అవార్డు 2025కు నన్ను ఎంపిక చేసి అవార్డు ఇచ్చిన ప్రపంచ సంప్రదాయ మరియు పరియావరణ పరిరక్షణ సేవా సంస్థ ( వి సి ఎ ఈపిసి ) న్యూఢిల్లీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవ డాక్టరేట్ అవార్డును నేడు ఈటల రాజేందర్ ఎంపీ మల్కాజిగిరి చేతులమీదుగా తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని శ్రీనివాస్ అన్నారు. గౌరవ డాక్టరేట్ అవార్డు 2025 పొందిన శ్రీనివాస్ తిపిరిసెట్టి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.



# రెండు బైక్‌లు ఢీ.. వ్యక్తికి తీవ్రగాయాలు

**నర్మెట, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త) :**
రెండు బైక్‌లు ఢీకొనగా వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన నర్మెట మండలకేంద్రంలో శనివారం నెలకొంది. సంఘటనకు సంబంధించి



పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. చెలుపూర్ మండలం శ్రీపతిపల్లికి చెందిన వంగ రవీందర్ తన స్కూటీపై నర్మెటకు వస్తుండగా నర్మెట నుంచి తరిగొప్పులవైపుకు టీవీఎస్ ఎక్సెల్‌పై వెళ్లుతున్న వ్యక్తులు ఢీకొనడంతో రవీందర్ తలకు తీవ్రగాయాలు అయ్యాయి. సంఘటన విషయం తెలుసుకున్న ఎస్ఐ నగేష్ 108కు సమాచారం అందించి క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు. ఈసందర్భంగా ఎమర్జెన్సీ టెక్నీషియన్ బండి పైలెట్ మారపాక రఘు, వనజలను ఎస్ఐ అభినందించారు.

# పురుగులమందు తాగిన వివాహిత మృతి

**కేసముద్రం, సెప్టెంబర్ 20:**
ప్రభాతవార్తరకట్న వేధింపులు భరించలేక క్రిమిసంహారక మందు తాగి చికిత్స పొందుతున్న కేసముద్రం మున్సిపాలిటీ గిర్నీ తండాకు చెందిన వివాహిత లైలా మృతి చెందినట్లు ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు.



గూడూరు మండలం పడమటి తండాకు చెందిన తేజావత్ ఈర్య చిన్న కూతురు తేజావత్ లైలాను 2021 లో గిర్నీ తండా కు చెందిన బానోత్ వినోద్ కు ఇచ్చి వివాహం జరిపించారని. వీరికి ఒక బాబు ఉన్నాడని, కొన్ని సంవత్సరాలుగా లైలాను అదనపు కట్నం తెమ్మని భర్త వినోద్, అత్త బానోత్ కమిలి, వినోద్ తాత బానోత్ రామకోటి వేధిస్తుండగా, వేధింపులు భరించలేక ఈ నెల 13 న లైలా ఎలుకల మందును కూల్ డ్రింక్ లో కలుపుకొని త్రాగి కడుపు నొప్పి వస్తుంటే వెంటనే మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి ఆ తర్వాత ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారని తెలిపారు. పరిస్థితి సీరియస్ గా ఉందని మెరుగైన చికిత్స కై హైదరాబాద్ నిమ్స్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయిందని ఎస్సై తెలిపారు. లైలా తండ్రి తేజావత్ ఈర్య ఇచిన దరఖాస్తు మేరకు వినోద్, కమిలి, రామకోటి లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# లైంగిక దాడికి యత్నించిన ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి

**హనుమకొండ బ్యూరో,ప్రభా తవా**
హనుమకొండ జిల్లా కలెక్టర్ కా ర్యాలయంలో సీనియర్ సహా యకుడు మహ్మద్ ఇర్ఫాన్ సో హెల్ తన సెక్షన్ లో పని చేస్తు న్న ఓ ఉద్యోగిని పై లైంగిక దాడికి యత్నించిన సదరు వ్యక్తిపై తగు చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను తెలంగాణ రెవె న్యూ ఎంప్లాయిస్ నాన్ గెజి టెడ్ అసోసియేషన్ హనుమ కొండ జిల్లా అధ్య క్షులు మరు పట్ల మల్లయ్య శుక్రవారం వి నతి పత్రం ద్వారా కో రారు. అలాగే జిల్లాలోని తహశీల్దార్ కార్యాలయాలలో పనిచేస్తున్న రెవెన్యూ నాన్‌గెజిటెడ్ ఉద్యో గులను నానా విధాలుగా ఇబ్బం దులకు గురి చేస్తూ సెలవు రోజులలో తప్పకుండా కార్యాలయానికి రావాలని మౌ ఖిక ఆదేశాలు జారీ చేస్తున్నా రని వినతి పత్రంలో పేర్కొన్నా రు. దీనిపై కలెక్టర్ సహృదయం తో కనీసం రెవెన్యూ కిందిస్థా యి ఉద్యోగులు వారి కుటుం బంతో గడిపేలా తహశీల్దారు, నాయబ్ తాసిల్దార్లకు ఆదేశా లు జారీ చేయాలని ఆయన కోరారు. తహశీల్దారు కార్యా లయాలలో పనిచేస్తున్న సిబ్బం దికి ఆఫీస్ ఆర్డర్ తీసి దాని ప్ర కారమే పని చేయించాలని కలెక్టర్ కోరారు. మహిళా ఉ ద్యోగులకు ప్రత్యేకమైన సౌక ర్యాలు కల్పించాలని వినతి పత్రం విజ్ఞప్తి చేశారు. ఓ మహి ళ ఉద్యోగిపై లైంగిక దాడికి యత్నించిన ఇర్ఫాన్ సోహెల్‌ను వెంటనే సస్పెండ్ చేసి అరెస్టు చేయించి రిమాండ్ కు పంపేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయిస్ నాన్ గె జిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవిహనుమకొండ జిల్లా గౌరవా ధ్యక్షులు పొట్లపెల్లి రవీందర్ రావు, ప్రధాన కార్యదర్శి మేకల రమేష్ మరియు తదితర ఉ ద్యోగులు పాల్గొన్నారు.




# గాయపడిన వ్యక్తికి రోడ్డుపైనే ప్రాథమిక చికిత్స చేసిన వైద్యులు

## - వైద్యుడు అభిలాష్‌ను అభినందించిన పలువురు

**జనగామ టౌన్, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త) :**
జనగామ జిల్లాకేంద్రంలోని నెల్లుట్ల ఓవర్‌బ్రిడ్జి మీద జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడగా రోడ్డుమీదనే ప్రాథమిక చికిత్సచేసి ఔదార్యాన్ని చాటారు డాక్టర్ అభిలాష్ సీఎస్. శనివారం సాయంత్రం నెల్లుట్ల బ్రిడ్జిమీద ప్రమాదం నెలకొంది. ఈసంఘటనలో పాలకుర్తి



మండల వాస్తవ్యులైన వైట్ల రాజు గాయపడగా అటుగా వెళ్లుతున్న ఆయుష్మాన్ హాస్పటల్‌లో పనిచేసే డాక్టర్ అభిలాష్ సీఎస్, కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి ప్రమాదాన్ని గమనించి వెంటనే వారు కారులోనుంచి దిగి ప్రాథమిక చికిత్స అందించారు. గాయం ప్రదేశంలో తీవ్ర రక్తస్రావం కావడంతో వెంటనే తన కారులోనుంచి ప్రాథమిక కిట్‌తీసుకుని



క్షతగాత్రుడి గాయానికి కుట్లువేసి ప్రాణాపాయం నుంచి కాపాడారు. ఈసంఘటన చూసిన రోడ్డుపై ప్రయాణించే ప్రజలు రోడ్డుపై క్షతగాత్రుడికి వైద్యం అందిస్తున్న వైద్యులను అభినందించారు. ఈసందర్భంగా కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి మాట్లాడుతూ ప్రతీ ఒక్క ప్రయాణీకుడు ఎవరైనా సరే వారి వాహనాలలో ప్రాథమిక కిట్టు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని, అదేవిధంగా ప్రతీ టూవీలర్ వాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని సూచించారు.

# లోకాయుక్తలో మహిళ ఫిర్యాదు

**బచ్చన్నపేట, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త) :**
బచ్చన్నపేట మండలంలోని చిన్నరామనచర్ల గ్రామానికి చెందిన ఓ రైతు



శనివారం తన భూ సమస్యలపై లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వివరాలను ఆమె వెల్లడించారు. 14ఏండ్లుగా కబ్జాలోఉన్నా తన భూమికి రక్షణ లేకుండా పోయిందని చిన్నరామచర్ల గ్రామానికి చెందిన గుర్రాల లలిత వాపోయారు. గ్రామంలో తనకు 4.05 ఎకరాల భూమి ఉందని వెల్లడించారు. 14ఏండ్లు కబ్జాలో ఉన్న తమ బోరుబావి, మోటర్లు ధ్వంసంచేసి, పంటలను నాశనం చేశారని, కేవలం కొందరు తప్పుడు రిపోర్టులు ఇచ్చిన కారణంగానే తనకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. కొందరు అధికారులు తమ సమస్య పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. తన కుటుంబంపై దాడులు చేసిన నేపథ్యంలో రెవెన్యూ అధికారులకు, పోలీస్ అధికారులకు వెళ్లి ఫిర్యాదు చేసిన పట్టించుకున్న వారే లేరని వెల్లడించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని తమ న్యాయమైన సమస్యను పరిష్కరించాలని ఆమె కోరారు. లేనిపక్షంలో త్వరలో వరంగల్ సీపీని కలిసి సమస్యపై పిర్యాదు చేస్తామని వెల్లడించారు.

# కాటారం వార్త

# ఎస్సీ, ఎస్టీలపై దాడులను అరికట్టడంలో నిర్లక్ష్యం విడనాడాలి

**-దళిత సంఘాల నాయకుల డిమాండ్**

**కాటారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

మంథని నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టీలపై దాడులను అరికట్టడంలో పోలీసుల నిర్లక్ష్యం విడనాడాలని డిఎల్ఎఫ్ నేత మార్వాడి సుదర్శన్, డిబిఎఫ్ నేత పి.శంకర్‌లు డిమాండ్ చేశారు. దళిత బహుజన ఫ్రంట్ , దళిత లిబరేషన్ ఫ్రంట్‌ల ఆధ్వర్యంలో శనివారం కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల అయ్యప్ప స్వామి ఫంక్షన్ హల్ లో ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం, దళితుల భూమి సమస్యలపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, డిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మర్వాడి సుదర్శన్‌లు మాట్లాడుతూ..కాటారం మండలం చింతకాని గ్రామంలో దళితులైన బొల్లెద్దు సమ్మయ్య, వెంకటమ్మ దళితులపై మాజీ సర్పంచ్ ఫిరోజ్ ఖాన్ దాడి చేసి నెల రోజులైన నేటికీ అరెస్టు చేయకుండా పోలీసులు అట్రాసిటి చట్టాన్ని నీరుగారుస్తున్నారని అన్నారు. ఫిరోజ్ ఖాన్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్




చేశారు. బాధితులైన సమ్మయ్య, వెంకటమ్మలపై అక్రమంగా బనాయించిన కౌంటర్ కేసును ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. చింతకాని శివారులోని 241సర్వే నెంబర్‌లో దళితుల భూమిని అన్యాక్రాంత ప్రయత్నాలను ప్రశ్నించిన నలుగురు దళితులపై అన్యాయంగా పెట్టిన కేసులను ఉపసంహరించుకొని, భూ అక్రమణకు ప్రయత్నం చేసిన న్యాయవాదిపై కేసులు నమోదు చేయాలన్నారు. మహముత్తారం, కాటారం, మహదేవపూర్ మండలాలో గతంలో దళితులకు పంపిణీ చేసిన భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాటారం 501లో సాగులో వున్న 121 మంది భూ హక్కు దారులకు డిజిటల్ సర్వే పూర్తయి నందున పట్టాలను వేంటనే జారి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించి పరిష్కారం చూపాలన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులు, భూమి సమస్యలపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలు తమ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. సమావేశం అనంతరం కాటారం డిఎస్పి సూర్యనారాయణని కలిసి చింతకాని దళితులపై దాడి చేసిన నిందితుడు ఫిరోజ్ ఖాన్‌ను అరెస్టు చేయాలని కోరారు. సమావేశం లో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆత్మూరి బాల్ రాజ్, మధు, ఎమ్మార్పిఎస్ నాయకులు బొడ్డు ఆశయ్య, బొబ్బిలి వెంకటయ్య, మారుపాక లచ్చయ్య, లింగాల రామయ్య, మానవ హక్కుల వేదిక నాయకులు సంజీవ్, నేతకాని సంఘం నాయకులు జాడి శ్రీశైలం, చింతకాని బాధితులు సమ్మయ్య, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-పశు వైద్యాధికారి డాక్టర్ భరత్ బాబు**

**-మీనాజీపేటలో పశువులకు టీకాలు వేసిన సిబ్బంది**

**మహముత్తారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**



పశు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి డాక్టర్ భరత్ బాబు అన్నారు. శనివారం మహముత్తారం మండలంలోని మీనాజీపేట గ్రామంలో పశువులకు టీకాలు వేసినట్లు తెలియజేశారు. ఇందులో భాగంగా తెల్ల పశువులలో ముద్ద చర్మం వ్యాధి టీకాలు, గేదెలలో గొంతు, గుండె వాపు టీకాలు వేయడం జరిగిందన్నారు. తెల్ల పశువులు 135గేదెలు, 56పశువులకు టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారి డాక్టర్ భరత్ బాబు తెలిపారు. సిబ్బంది శ్రీనివాస్, వ్యాక్సినేటర్స్ సారయ్య, రమేష్, గోపాల మిత్ర పోచయ్యలు పాల్గొన్నారు.

## నేడు మెగా ఉచిత వైద్య శిబిరం

**-మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**మల్హర్‌రావు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని పాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం చంద్రుపట్ల అనసూయమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెనీ హాస్పిటల్ మంథని, రుద్ర సత్యం బాబు పిల్లల హాస్పిటల్ గోదావరిఖని వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ట్రస్ట్ డైరెక్టర్ బండ శ్రీకాంత్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనసూయమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొననున్నారని తెలిపారు. శిబిరంలో ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సత్యం బాబు, డాక్టర్ వి.లక్ష్మి ్మ నారాయణ, జనరల్ ఫిజీషియన్ పాల్గొంటారని తెలిపారు. చిన్న పిల్లలలో, పెద్దవారిలో వైరల్ జ్వరాలు, జనరల్ వ్యాధులు బీపీ, షుగర్, ఇసిజి వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున తాడిచర్ల చుట్టు పక్కల మారుమూల ప్రాంతాల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ఆదివాసి విద్యార్థిని

**కాళేశ్వరం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 18న జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్స్‌లో కాటారం కేజీబీవీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కాళేశ్వరం గ్రామానికి చెందిన మంగాయి నాగేశ్వరి రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్స్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ చల్ల సునీత తెలిపారు. ఈనెల 25 నుండి 28 వరకు నిజామాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో నాగేశ్వరి ఆడనున్నట్లు వారు తెలిపారు. చిన్న వయసులోనే రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన ఆదివాసి విద్యార్థినిని తల్లిదండ్రులు మంగాయి వెంకటమ్మ-లక్ష్మణ్, కాళేశ్వరం గ్రామస్తులు, కళాశాల ప్రిన్సిపల్ చల్ల సునీత, పిఈటి రాజేశ్వరి, పలువురు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అటవీ జంతువుల వేటగాళ్ల అరెస్ట్..

**-15నెలలకు వీడిన దుర్గం ప్రవీణ్ డెత్ మిస్టరీ**

**-నిందితులను రిమాండ్‌కు తరలించిన పోలీసులు..**

**-వివరాలు వెల్లడించిన కాటారం డిఎస్పీ సూర్యనారాయణ**

**కాళేశ్వరం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**



అటవీ జంతువుల వేటగాళ్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కాటారం డిఎస్పీ సూర్య నారాయణ తెలిపారు. కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ సూర్యనారాయణ ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన చకినారపు సంతోష్, వేల్పుల నాగరాజు, కొరళ్ళ శేఖర్, చకినారపు బాపు, వెల్పుల సురేష్, చకినారపు శ్రీనివాస్‌లు గత కొన్ని సంవత్సరాలుగా అడవిలో కరెంటు తీగలు అమర్చి అడవి జంతువులను చంపి వాటిని తినడం, మాంసం అమ్మే అలవాటు ఉందని తెలిపారు. అదేవిధంగా గత సంవత్సరం మే నెల 31న బల్లాపూర్ శివారు అడవిలో కరెంటు వైర్లు అమర్చగా మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం బోరంపల్లికి చెందిన దుర్గం ప్రవీణ్(29) అమర్చిన విద్యుత్ తీగలకు తాకి చనిపోయినట్లు తెలిపారు. పై వ్యక్తులు అట్టి కరెంటు తీగలను పెట్టినట్లుగా పోలీసుల విచారణలో తేలినట్లు కాటారం డిఎస్పీ సూర్యనారాయణ తెలిపారు. ఆరుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుంది. సమావేశంలో మహదేవపూర్ సిఐ ఎన్.వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్సై గన్‌రెడ్డి తమాష రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఆడబిడ్డలు పూల పండుగను ఘనంగా నిర్వహించుకోవాలి..

**మల్హర్‌రావు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

మండలంలోని పెద్దతుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో విద్యార్థినీలు, ఉపాధ్యాయురాలు ఉత్సాహంగా బతుకమ్మను ఆడుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.తిరుపతి మాట్లాడుతూ..పూలతో పూలను పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ సంస్కృతి అని, ఆడబిడ్డలు పూల పండుగను ఆనందంతో ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మానస, సుజాత, సిహెచ్ శర్మ, యాకూబ్ పాషా, ఐత మహేందర్, గోపి నాయక్, చంద్ర ప్రకాష్, ఒ.ఎస్ సందీప్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలు ఫరిఢవిల్లాలి

**-మాంటిస్సోరి ప్రధానోపాధ్యాయులు సునీష్**

**-ఘనంగా మాంటిస్సోరిలో ముందస్తు బతుకమ్మ సంబరాలు**

**కాటారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**



సంస్కృతి సాంప్రదాయాలు ఫరిడవిల్లాలని మాంటిస్సోరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీష్ అన్నారు. కాటారం మండలకేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో



బతుకమ్మను ఆడిపాడారు. అంతకముందు మాంటిస్సోరి పాఠశాల బృందం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈసందర్భంగా ముందస్తు బతుకమ్మ సంబరాలతో పాఠశాల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థినీల నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీష్, రమణా రెడ్డి, ధన్య మిస్, చందుతో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫెన్షన్ పెంచాలని కాళేశ్వరం కార్యదర్శికి వినతి

**కాళేశ్వరం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలం కాళేశ్వరం ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు లేతకరి అవినాష్ ఆధ్వర్యంలో కాళేశ్వరం గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణకు శనివారం వినతి పత్రం సమర్పించారు. వికలాంగులకు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు, ఫెన్షన్ పెంచాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చకినారపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నర్సంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్ కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారము నర్సంపేట మండలంలో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం బానోజిపేట గ్రామంలో శనివారం నిర్వహించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని అలాగే మన ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలందరికీ పూర్తి అవగాహన కల్పించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కావున ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేసే పార్టీ గెలుపుకు సహకరించాలి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదేశానుసారం మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజేశ్వరరావు సస్పెన్షన్ ఎత్తివేసి మళ్లీ పార్టీలోకి ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. అలాగే గ్రామంలో నూతనంగా గ్రామ పార్టీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షునిగా భీమగాని మల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కట్ల జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మాలోతు వీరన్న, ఉపాధ్యక్షులుగా అజ్మీర రాజన్న, గోపు స్వామి, కార్యదర్శులు కుక్క ముడి అశోక్, మేకల మల్లయ్య, కోశాధికారిగా కట్ల మోహన్ రెడ్డి, ప్రచార కార్యదర్శిగా ఆరెల్లి అశోక్, గ్రామంలో పూర్తి కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గజ్జిరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్స్ పెండ్యాల మధు, బానోతు రాము, మండల పార్టీ ఉపాధ్యక్షులు దౌడు భాస్కర్, బొజ్జ ఐలయ్య, మండల కార్యదర్శి పోలేపాక బిక్షపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ముఖ్య కార్యకర్తలు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## లంబాడీలు ఆదివాసీల మధ్య చిచ్చుపెడుతున్న ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి

నర్సంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

లంబాడీలు ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతున్న తెల్ల వెంకటరావు సోయం బాబురావు చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని ఎల్‌జేఏసీ వైస్ చైర్మన్ గుగులత్ కిషన్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్‌లు అన్నారు. శనివారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో తేజావత్ వాసు నాయక్ ఆధ్వర్యంలో ఈనెల 28న మానుకోటలో జరిగే లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ ర్యాలీ ఆత్మగౌరవ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. సభకు లంబాడి సోదరులు స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ ఈ సందర్భంగా మానుకోట లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ వైస్ చైర్మన్ గుగులోతు కిషన్ నాయక్ లంబాడీలు సుగాలీలు బంజారాలు చట్టబద్ధంగానే ఎస్టీ హోదా కలిగి ఉన్నాము మేము వలసవాదులము కాము ఈ దేశానికి మూలవాసులన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంతోష్ నాయక్, సుభాష్ నాయక్, రాము నాయక్, రాజేందర్ నాయక్, వీరన్న నాయక్, రాజు నాయక్, హాతిరం నాయక్, భూక్య రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండు,బస్సు డిపోలను పరిశీలించిన ఎమ్మెల్యే

నర్సంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపో,జల్లి,నెక్కొండ బస్టాండ్లను ఆర్ఎంతో కలిసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం పరిశీలించారు. నర్సంపేట పట్టణంలోని బస్టాండ్ డిపో,బస్సు డిపోకు సంబంధించిన ఖాళీ స్థలాలను వరంగల్ ఆర్టీసీ ఆర్ఎం విజయ్ భానుతో కలిసి పరిశీలించి రోడ్డుపైన అభ్యంతరకరమైనటువంటి షాపులను వెనుకకు జరపడంతో పాటు ఖాళీ ప్రదేశంలో పార్కింగ్ ఏర్పాటు ప్రజలకు అంతరాయం లేకుండా రవాణా సౌకర్యం ఉండేందుకు కావలసిన ఏర్పాట్లు అదనపు గదుల నిర్మాణం వంటి అభివృద్ధి పనులను చేసేందుకు పరిశీలించారు. వీటితోపాటు చెన్నారావుపేట మండలం జల్లిలో బస్టాండ్, నెక్కొండ బస్టాండు ప్రాంతాలను పరిశీలించి అతి త్వరలో అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు పెడెం రామానంద్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## కేఎస్ఆర్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

నర్సంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

బతుకమ్మ పండుగ ప్రారంభ ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని కేఎస్ఆర్ పాఠశాల, శ్రీఅభ్యాస్ పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఆర్డీవో ఉమారాణి ముఖ్య అతిథిగా హాజరై పిల్లలకు పండుగ విశిష్టత గురించి తెలిపారు. అదేవిధంగా ఐసిడిఎస్ సీడీపీవో మధురిమ, ఎస్ఐ స్వాతి హాజరై విద్యార్థులతో బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు నిర్వహించారు. పాఠశాల చైర్మన్ నరహరి రాజేందర్‌రెడ్డి, కరస్పాండెంట్ స్వాతి, ప్రిన్సిపాల్ రాకేష్‌లు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ముందస్తు బతుకమ్మ సంబరాలలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పల్లం నవీన్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ రాంబాబు, ప్రోగ్రాం ఆఫీసర్ సంధ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బాలాజీ టెక్నోస్కూల్, అక్షర స్కూల్, విజ్‌డమ్ హైస్కూల్, మాంటిసోరి హైస్కూల్స్‌లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.



## రైతులకు యూరియాను వెంటనే అందించాలి

నర్సంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం పట్ల అనుసరిస్తున్న నిరక్ష్య వైఖరి వలన రైతాంగం, వ్యవసాయరంగం పూర్తి సంక్షోభంలో కూరుకుపోతున్నదని అఖిల భారత ఐక్య రైతు సంఘం(ఏ.ఐ.యు.కె.ఎస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి అన్నారు.శనివారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఏ ఐ యు కె ఎస్ ఆధ్వర్యంలో రైతులకు అవసరమైన యూరియా ను వెంటనే అందించి, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ డివిజనల్ ఆఫీస్(ఏ.డి.ఏ)లో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందం అందించారు.ఈసందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ,రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు రైతంగం పట్ల పక్షపాత ధోరణిని అనుసరించకుండా కక్షపూరిత వైఖరిని అనుసరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రానికి 9.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమండగా, 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయడంతో మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఏర్పడిందన్నారు. దీంతో రైతులు తెల్లవారుజామున నుండి ఆగ్రో, గ్రోమోర్ సెంటర్లు, పిఎసిఎస్, రైతు వేదికల ముందు గంటల తరబడి క్యూ లైన్ లలో నిలుచొని స్పృహ తప్పి పడిపోతున్నారని తెలిపారు. పంటలకు చిరు పొట్ట దశలో వేయాల్సిన యూరియా సరైన సమయానికి అందించకపోవడంతో పంట దిగుబడి పూర్తిగా దెబ్బతిని పెట్టిన పెట్టుబడులు రాక, రైతాంగం చేసిన కష్టం వృధాగా మారి, ఆర్థికంగా అప్పుల పాలయ్యే పరిస్థితులు పాలకవర్గాలు కల్పిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కోశాధికారి ధార లింగన్న, జిల్లా నాయకులు సింగన బోయిన కట్టన్న, అడ్డూరి రాజు, జవహర్ లాల్, గణిపాక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ముగిసిన బొడ్డెమ్మ వేడుకలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

బొడ్డెమ్మ పర్వదిన వేడుకలు మండలంలో శనివారం కన్నుల పండుగగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు బొడ్డెమ్మ వేడుకలు గ్రామాల్లో నిర్వహించారు. కాగా పాపయ్యపేట గ్రామంలో రాదరాగవులు ఇంటి ఆవరణంలో నిర్వహించిన బొడ్డెమ్మ ముగింపు వేడుకలు జరిగాయి. వివిధ రకాల పూలతో బొడ్డెమ్మను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం సమీపంలోని జలాశయాల్లో బొడ్డెమ్మను సాగనంపారు. స్థానిక మహిళలు స్వర్ణలత, బుడిగె అరుణ, బుర్రి అరుణ, యాదమ్మ, జ్యోతి, శైలు, సావిత్రి, స్పందన, లిఖాస రెడ్డి, మానస, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## నర్సంపేట ఏజీపీగా అంబటి రాజ్ కుమార్

నర్సంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



నర్సంపేట సబ్ కోర్టు ఏజిపిగా అంబటి రాజ్ కుమార్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. నర్సంపేట పట్టణ కేంద్రానికి చెందిన అంబటి రాజ్ కుమార్ న్యాయవాదిగా 15 సంవత్సరాల నుండి నర్సంపేట కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఈ ఉత్తర్వులో నర్సంపేట సబ్ కోర్టు ఏజిపిగా మూడు సంవత్సరాలు పాటు అదనపు గవర్నమెంట్ లీడర్‌గా కొనసాగనున్నట్లు తెలంగాణ న్యాయశాఖ కార్యాలయం ఉత్తర్వులో తెలిపింది.

## పంతులుపల్లి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు

నల్లబెల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



నల్లబెల్లి మండలంలోని నాగరాజుపల్లి గ్రామ పరిధిలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల హెడ్మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి, ఉపాధ్యాయులు కూనమళ్ల రాజన్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ పండుగ సంబరాల కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి, ఏపిపిసి చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి ్మ ముఖ్య అతిథులుగా హాజరై, విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడి తదనంతరం పిల్లలకు ప్రసాదం పంపిణీ చేశారు. వీరితోపాటు స్థానిక అంగన్వాడీ టీచర ఆవునూరి సుజాత, స్థానిక మహిళలు ఆసం హేమలత, ఊట్కూరి ఇందిర, ఎరుకల శైలజ, నేతునూరి సుమలత, బైరి రమ,అనుముల కవిత, ఊట్కూరి సరోజన, ఎరుకల నర్సక్క, అంబాల సరోజన, ఏములపెల్లి రజిత,రాధారపు విజయ మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## దుగ్గొండి హైస్కూల్‌లో బతుకమమ్మ వేడుకలు

దుగ్గొండి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో ఉపాధ్యాయురాల్లు ముందస్తుగా రంగు రంగుల పూలతో ఒక ప్లేట్లో వరుస మీద వరుసతో పూలను పేర్చి తెలంగాణ సంప్రదాయాలు ఉట్టిపడేలా చేశారు. బతుకమ్మ ఆటలు ఆడి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, ఉపాధ్యాయురాలు సుశీల, విజయలక్ష్మి, సునిత, సంధ్యారాణి, రజిని లీలావతి, కరుణ, మహేష్, ఎస్‌కె. అహ్మద్, జుమ్మిలాల్, కిరణ్‌కుమార్, శ్రీనివాస్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెండు సంక్షేమ పథకాలకు పచ్చ జెండా ఊపిన రాష్ట్ర ప్రభుత్వం

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో రెండు సరికొత్త సంక్షేమ పథకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీస్ టిజిఎంఎఫ్సి సహాయం కింద, ఫఖీర్, దూదేకుల, ఇతర నిరుపేద ముస్లిం వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన (మహిళలకు మాత్రమే ), రేవంత్ అన్నా కా సహారా మిస్కీను కే లియే పథకం ద్వార ద్విచక్ర వాహనాలు, విద్యుత్ ఆధారిత ద్విచక్ర వాహనాల పంపిణీ ద్వార ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రెండు పథకాలను ప్రారంభించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం.సర్దార్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.

**ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం.**

ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన" జిల్లాలలో మైనారిటీ మహిళలకు (వితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు మొదలైన వారు) మాత్రమే ఒక్కసారిగా 50,000 రూపాయల ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. ఈ పథకం కింద చిన్న వ్యాపారాలు, వీధి వ్యాపారాలు మొదలైన వాటికి ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు.

**రేవంత్ అన్నా కా సహారా మిస్కీను కే లియే పథకం.**

అర్హత కలిగిన మైనారిటీ లబ్ధిదారులకు ద్విచక్ర వాహనాలు, విద్యుత్ ఆధారిత ద్విచక్ర వాహనాల రూపంలో ఒకేసారి నిధులు అందజేయడం ద్వారా ఆర్థిక సహాయం అర్హత కలిగిన మైనారిటీ అభ్యర్థులకు ఒక్కొక్కరికి 1,00,000 విలువ గల ద్విచక్ర వాహనాలు, విద్యుత్ ఆధారిత ద్విచక్ర వాహనాలు మంజూరు చేయబడతాయన్నారు. ములుగు జిల్లాలో అర్హత మరియు ఆసక్తి కలవారు ఒబిఎంఎంఎస్ ఆన్ లైన్ పోర్టల్ https://tgobmmsnew.cgg.gov. ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ప్రారంభ తేదీ :19.09.2025, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ముగింపు తేదీ : 06.10.2025 అర్ధరాత్రి. అర్హతా ప్రమాణాలు :దరఖాస్తుదారు ఫఖీర్/ దూదేకుల/ దుర్బల ముస్లిం సమాజానికి చెందినవారై ఉండాలి. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలుకు సంవత్సరానికి 1,50,000, పట్టణ ప్రాంతాలుకు సంవత్సరానికి 2,00,000. చిరునామా రుజువుగా (తప్పనిసరి) దరఖాస్తు దారుని ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు / ఆహార భద్రతా కార్డును జతపరచాలి. ధరఖాస్తుదారుడి వయస్సు 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. (వయస్సు రుజువుగా ఓటరు గుర్తింపు కార్డు/ఆధార్ కార్డు) తప్పనిసరి. ధరఖాస్తుదారుడు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. మోపెడ్‌లు /బైక్ /ఈ బైక్ రూపంలో ఒకేసారి గ్రాంట్ ఒక కుటుంబానికి మాత్రమే ఇవ్వ బడుతుంది. గత 5 సంవత్సరాలుగా మైనారిటి కార్పొరేషన్ / ప్రభుత్వం నుండి సబ్సిడీని పొందిన వ్యక్తులు, వారి కుటుంబ సభ్యులు ఈ పథకానికి అనర్హులు. ఇతర వివరాలకు 9989661146/ 7989022063 చరవాణి నెంబర్లను సంప్రదించగలరని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం.సర్ధార్ సింగ్ తెలిపారు.




## ద్విచక్ర వాహనం, ఆటో...ఢీ

ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు.

**వెంకటాపురం ప్రభాత వార్త,**



వెంకటాపురం మండల కేంద్ర మైన శివాలయం మూల మలుపు వద్ద శనివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎదు రెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం, ఆటో ఢీకొన్నట్టు సంఘటనా స్థలంలో ప్రత్యక్ష సాక్షులు తెలిపినట్టు సమాచారం. ఈ ప్రమాదంలో ఉప్పేడు గొల్లగూడెం గ్రామానికి చెందిన నూకల సూరయ్య తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన సూరయ్యను వెంటనే వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఢీకొన్న అనంతరం ఆటో డ్రైవర్ వాహనంతో సహా పరారయ్యాడని సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఏజెన్సీ ప్రాంతంలో వెలసిన మావోయిస్టు పోస్టర్లు

**వెంకటాపురం ప్రభాత వార్త,**

వెంకటాపురం మండలం పాత్రాపురం గ్రామం నుండి టేకుల బోరు గ్రామ శివారు వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా వెలిసిన కేంద్ర కమిటీ భారత కమ్యూనిస్టు మావోయిస్టు పార్టీ వాల్ పోస్టర్లు, కరపత్రాలు ఏజెన్సీ ప్రాంతంలో అలజడి సృష్టించాయి. గత కొంతకాలంగా స్తబ్దతగా ఉన్న మావోయి స్టులు కరపత్రాల ద్వారా తమ ఉనికిని చాటుకున్నట్టు తెలుస్తోంది. ఆపరేషన్ కర్రెగుట్టలు, కగార్ వంటి ఘటనల తర్వాత మావోయిస్టులు ఆత్మ రక్షణలో పడ్డారు. కేంద్ర కమిటీ సభ్యులు మొదలుకొని, దళ సభ్యులు పెద్ద ఎత్తున అటు భద్రాద్రి జిల్లాలో, ఇటు ములుగు జిల్లాలో పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలుస్తున్న సందర్భంలో.. టేకుల బోరులో వెలిసిన కరపత్రాలతో స్థానికంగా ఉన్న ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎప్పుడు ఎక్కడ ఏ క్షణం ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కు మంటున్నారు. మావోయిస్టులు వదిలిన లేఖగా భావిస్తున్న కరపత్రంలో ...సీపీఐ (మావోయిస్టు) 21వ స్థాపనా వార్షికోత్సవాలను సెప్టెంబర్ 21 నుండి 27 వరకు దేశవ్యాప్తంగా విప్లవ స్ఫూర్తితో నిర్వహించండని పేర్కొన్నారు. విప్లవోద్యమాన్ని కాపాడుకుందాం. విప్లవ ప్రతిఘాతక పార్టీని, పీ.ఎల్.జీ.ఏ.ను, ఐక్యసంఘటనను, ఖికగార్ఖి యుద్ధాన్ని విఫలం చేసేందుకు విశాల ప్రజారాశులను వర్గపోరాటంలో,





గెరిల్లా యుద్ధంలో సమీకరిద్దాం. శత్రువుకు అభేద్యంగా పార్టీని తీర్చిదిద్దు కుందాం. విప్లవోద్యమ వెనకంజ స్థితిని అధిగమించే సమర్థతలను పెంచుకుందాం. పార్టీ శ్రేణులకు, పీ.ఎల్.జీ.ఏ. బలగాలకు, విప్లవ ప్రజా నిర్మాణాలకు, ప్రజానీకానికి సీపీఐ (మావోయిస్టు) కేంద్రకమిటీ పిలుపు అనికేంద్రకమిటీ భారత కమ్యూనిస్టు పార్టీ పేరిట ఉన్న లేఖ సారాంశం. నిఘా వర్గాలు కూడా ఈ లేఖ పై దృష్టి సారించినట్లు వినికిడి.

## విజన్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

వెంకటాపురం ప్రభాతవార్త :



వెంకటాపురం విజన్ స్కూల్‌లో బతుకమ్మ పండుగను శనివారం నాడు ఎంతో ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించాం. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే ఈ పండుగను స్కూల్ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాలకవర్గం సభ్యులు సమూహంగా జరిపారు. విద్యార్థులు పుష్పాలతో అలంకరించిన బతుకమ్మలను తయారు చేసి, సాంప్రదాయ గీతాలతో నృత్యం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడాయి. విద్యార్థులు బతుకమ్మ ఆవిర్భావం, దాని ప్రాధాన్యతపై చక్కటి ప్రసంగాలు ఇచ్చారు. పాఠశాల యాజమాన్యం బాహుబలేంద్రుని వెంకటరామా రావు మాట్లాడుతూ, "ఈ రకమైన సంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయి," అని చెప్పారు. ఈ కార్యక్రమంకు విజేతలను సెలెక్ట్ చెయ్యడానికి విచ్చేసి జడ్జెస్‌అమరావతి అరుణ కొండూరి గీత బచ్చు జ్యోత్స్న గుర్రం స్వ బతుకమ్మ విజేతలుగా మొదటి బహుమతి: పల్నాటి శాన్వి శ్రీ, 3వ తరగతిరెండొవ బహుమతి: చెన్నం శ్రీవల్లి, 8వ తరగతిమూడవ బహుమతి: తోట నిఖిత, 3వ తరగతిఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికి విజన్ స్కూల్ కుటుంబం కృతజ్ఞతలు తెలియజేసింది

## ఇంచర్లలో న్యాయ విజ్ఞాన సదస్సు

**మద్యం తాగి వాహనాలు నడపరాదు**

**చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్**

**డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ స్వామిదాస్**

**ములుగు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యర్యంలో ములుగు మండలం ఇంచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిది గా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలిగివుండాలని, మోటార్ వెహికల్ చట్టం గురించి వివరించి మద్యం తాగి వాహనాలు నడపటం నేరమని అన్నారు. రైతులనుద్దేశించి మాట్లాడుతూ, విత్తనాలు, ఎరువులు మరియు మందులు కొనేటప్పుడు గడువు తేదీని జాగ్రత్తగా చూసి కొనాలని, కొన్న తర్వాత తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, మరియు విత్తనాలు మొలకెత్తక పోతే వినియోగదారుల ఫోరమ్ లో కేసు దాఖలు చేసుకోవాలని సూచించారు అలాగే ఉచిత న్యాయం ఎలా పొందాలో వివరించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, గ్రామప్రజలు మరియు రైతులు పాల్గొన్నారు.




## ఉత్తమ టీచర్ కు ఆత్మీయ సన్మానం

**రజిత టీచర్ సేవలు మరువలేనివి ప్రధానోపాధ్యాయులు రాజేందర్**

*ములుగు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :*



విద్యార్థుల ను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న రజిత టీచర్ సేవలు మరువలేనివని గుంటూరుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని రజిత టీచర్ కు జిల్లాస్థాయి లో ఉత్తమ టీచర్ గా సన్మానం జరిగింది. ఈ క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో శనివారం పాఠశాలలో జరిగిన పిటిఎం సమావేశంలో గ్రామస్తులు శాలువా కప్పి పూల గుచ్ఛ అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తిలో కి చేరినప్పటి నుండి రజిత టీచర్ పనిచేసిన ప్రతి పాఠశాలలో ఎంతో నిబద్ధతతో విధులు నిర్వర్తించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ వడ్డీ ఎక్కువ లాభం

**టిజీబీలో అగ్రిగోల్డ్ లోన్ ఖాతాదారులు గోల్డ్ లోన్ సద్వినియోగం చేసుకోవాలి**

**బ్యాంకు మేనేజర్ చిగురు మామిడి సుమన్**

**ములుగు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో తక్కువ వడ్డీతో బంగారు ఆభరణాలపై అగ్రిగోల్డ్ రుణాలు ఇస్తున్నట్లు మేనేజర్ చిగురుమామిడి సుమన్ తెలిపారు. బంగారు నగలపై ఒక గ్రాముకి రూపాయలు 6,300 రుణ సౌకర్యం ఉందని తెలిపారు. అకౌంట్ లేనివారికి అకౌంటు ఓపెన్ చేసి తక్షణమే రుణం మంజూరు చేస్తామని అన్నారు. పి ఎం ఎస్ బి వై పథకం కింద రెండు లక్షల ప్రమాద బీమా కేవలం సంవత్సరానికి 20 రూపాయలకు మాత్రమే వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు పరిధిలో వ్యవసాయ పనిముట్లకు, ధాన్యం మిల్లులకు, చేపల పెంపకానికి, కోళ్ల ఫారాలకు, డైరీకి, మేకలు గొర్రెల పెంపకానికి, శీతల గిడ్డంగులు ఎఫ్.పి.ఓ తదితర వాటికి రుణ సదుపాయం కలదని ఆయన వివరించారు.

# ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి

జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రాధిక

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** పాఠశాలలో చదివే ప్రతి ఒక్క విద్యార్థికి ఎన్నికలపై అవగాహన కలిగి ఉండాలని ప్రధానోపాధ్యాయులు రాధిక అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు రాధిక ఆధ్వర్యంలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ అధికారులుగా ఉపాధ్యాయులు పారదర్శకంగా నిర్వహించగా.. స్టూడెంట్ కౌన్సిల్ పదవుల కోసం విద్యార్థులు నామినేషన్ వేశారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్, ఈవీఎంపై ఓటింగ్ విధానం, కౌంటింగ్, నామినేషన్, విత్ డ్రా లాంటి వాటిపై అవగాహన కల్పించారు. పోటీలో నిలిచిన విద్యార్థులకు గుర్తులు కేటాయించి పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాధిక మాట్లాడుతూ.. ఎన్నికల ద్వారా గెలుపు ఓటములను విద్యార్థులు సమానంగా స్వీకరించాలని, పదవి అనేది హక్కుగా కాకుండా బాధ్యత, సేవతో పని చేయాలని, ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్య విలువలు తెలుస్తాయని, క్రమశిక్షణ, నిజాయితీ, నాయకత్వ లక్షణాలు, సహకారం, సమన్వయం వంటి మంచి లక్షణాలు పెంపొందుతాయని, అలాగే భవిష్యత్తులో భావి భారత పౌరులుగా దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి మన పాఠశాలకు, గ్రామానికి, మన దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఎన్నికల అనంతరం ఫలితాలను పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాధిక మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎం.డి ఫరీనా భేగం లు విడుదల చేశారు. ఈ ఎన్నికల్లో సృజన్ 42 ఓట్లతో మరియు వర్షిణి 26 ఓట్లతో ఘన విజయం సాధించారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ ఎన్నికలకు కావలసిన సామగ్రి ఏర్పాటు చేసి సహకరించిన ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ఫరీన్ బేగం, ఉపాధ్యాయులు బాబురావు, అంబేద్కర్, ఫిరోజ్, సంధ్య, కిషోర్ బాబు, కిరణ్, మహేష్, వేణు, నవీన్, జోష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు తక్షణమే పెంచాలి

ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్




**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** వృద్దులు, వికలాంగులు, వితంతువులు, చేయూత ఫించన్ దారులకు వెంటనే ఫించన్లు పెంచాలని ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ అన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పింఛన్ దారులు ముట్టడి చేసి పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కాడపాక శ్యామ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి నెల ఒకటవ తేదీ నుండి 5వ తేదీ లోపు వికలాంగులకు రూ.6000, వృద్దులు, వితంతువులకు రూ.4000, చేయూత పెన్షన్ దారులకు రూ.4000 పింఛన్లు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కి 22 నెలలు గడుస్తున్నా వారికి న్యాయం చేయలేదని, దీనికి నిరసనగా గ్రామపంచాయతీలను ముట్టడి చేసినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు వెంటనే వారికి పింఛన్లు పెంచాలని, రక్తహీనత, కండరాలహీనత వ్యాధిగ్రస్తులకు ప్రతి నెల రూ.15 వేలు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల నాయకులు మెట్టు సుజాత, తైనవేని సరిత, ఆల్లెపు రవి, రెడ్డి ధనంజయ్, చంటి సదానందం, రెడ్డి శంకర్, బిస్కుల రవి, సమ్మక్క, భద్రమ్మ, సాంబయ్య, కుమారస్వామి, సరోజన, నరసమ్మ, కొమరమ్మ, రాజయ్య, హసీనా బేగం, సమ్మక్క, లక్ష్మి, కేతమ్మ, మహబూబి, ఐలక్క, వినోద, శంకరయ్య, ఐలయ్య, లింగయ్య, శ్రీకాంత్, భాగ్యలక్ష్మి, మల్లమ్మ, పోచమ్మ, భాగ్యలక్ష్మి, కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ మేరీ హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు

కరస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి.



**గోవిందరావుపేట ప్రభాతవార్త** శనివారం పసర సెయింట్ మేరీ హై స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థిని,విద్యార్థులు, ఉపాధ్యాయురాలు, (163) వ జాతీయ రహదారి పసర చౌరస్తాలో కోలాటాలతో, డప్పుచప్పుళ్లతో, నృత్యాలతో, బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అలాగే బతుకమ్మలను పాఠశాల ఆవరణంలో ఉంచి రకరకాల బతుకమ్మ పాటలను పాడుతూ నృత్యాలు చేస్తూ అలరించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు చిరునామాగా, బతుకమ్మ ఉత్సవాలు సెయింట్ మేరీ స్కూల్ లో అంబరాన్ని అంటాయి. మన చుట్టూ ఉన్న పర్యావరణాన్ని కన్నతల్లిగా భావించి పూలతో ఆదరించడం అనాదిగా వస్తున్న ఆచారం సాంప్రదాయంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కరస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బతుకమ్మ పండగ నిలుస్తుందని అన్నారు. బతుకమ్మ అంటే పకృతిని ప్రేమించే పండగ అని అన్నారు. ప్రకృతిని రక్షించుకోవడం ద్వారా మన భవిష్యత్ తరాలు బాగుంటాయని తెలిపారు. అలాగే బతుకమ్మ ఇతి వృత్తాంతాన్ని విద్యార్థిని విద్యార్థులకు జరిగే పండుగ గొప్పదని వివరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ ఉత్సాహంగా పాల్గొని పాఠశాల ఆవరణంలో కోలాటంతో ఆడి పాడారు. రంగురంగుల బతుకమ్మలతో పండుగ వాతావరణాన్ని అలరించారు.

# కాటాపురంలో మెగా హెల్తు క్యాంపు నిర్వహన,,!!

మేడారం ప్రభాతవార్త 20



మహిళలు ఆరోగ్యంగా ఎదగాలంటే వైద్యపరీక్షలు ముఖ్యమని వైద్య నిపుణులు అన్నారు. ఎలాంటి రుగ్మతలు ఉన్నా బయటకు తెలుస్తాయన్నారు. అప్పడే నిజనిర్ధాన చేసుకోని సరైనవైద్యం తీసుకున్నట్లయితె ఇండ్లలోని అందరు ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు మహిళావైద్యులు జనరల్ డాక్టర్ మునేష్ కుమార్ శనివారం కాటాపురం ఆరోగ్యకేంద్రంలొ మెగాహెల్తు క్యాంపును నిర్వహించారు. డాక్టర్ రంజిత్ ఆధ్వర్యంలొ నిర్వహించిన ఈక్యాంపు నకు కాటాపురం, బెస్తగుంపు ఐలాపురం నేతకానిగుంపు, ఎస్సీకాలనీ, ముస్లింవాడ, దామెరవాయి, కెసి ఆర్ కాలనీ, క్రాస్ రోడ్ బొర్లాయి గుంపు లనుంచి పెద్దసంఖ్యలొ మహిళలు, పిల్లలు, గర్భిని మహిళలు, డెంగ్యూజ్వరం పీడితులు ఇంకా పలురకాల రుగ్మతలు ఉన్న మహిళలు మెగాహెల్తు క్యాంపును సంద ర్శించారు. ఆరోగ్యకేంద్రం అంతాపేషంట్లతొ కిట కిలాడింది. ఈసంథర్భంగా వైద్యులు మాట్లాడుతు మహిళలు ఆరోగ్యపరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటెనె ఇంట్లో వాల్లంతా ఏసమస్యలు లేకుండా ఉంటా రన్నారు. కాటాపురం ఏరియా ఆసుపత్రిలొ ప్రథమంగా హెల్తుక్యాంపును నిర్వహించి నందున పెద్ద ఎత్తున మహిళలు పిల్లలు హజరై హెల్త్ చకప్ చేయించుకున్నారు ఈకార్యక్రమంలొ డాక్టర్ రంజిత్ ,పార్మసిస్టు, ఎల్ టి స్టాఫ్ నర్సు, తదితరులు పాల్గొన్నారు.

## ఏటూర్‌నాగారం వార్త

# బాటసారి నీ ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

వ్యక్తి కాలు తెగిపడిన హృదయ విదారక ఘటన



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 20:** మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బాటసారిని ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో కాలు తెగి కొంత దూరాన పడిన హృదయ విదారక ఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన రాందాస్ సర్వేశ్వరరావు వ్యవసాయ పనుల నిమిత్తం మిర్చి చేను వద్దకు వెళ్లి మిర్చి చేను దుక్కి దున్నించు కొని, మధ్యాహ్నం సమయం లో ఇంటికితిరిగి వస్తున్న క్రమంలో జాతీయ రహదారిపై ముళ్ళ కట్ట గ్రామానికి చెందిన గడిగ రాజ్ కుమార్, గడ్డం రమేష్ లు ద్విచక్ర వాహనంపై అతిగా మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడుపుతూ అతివేగంగా ఢీకొట్టడంతో సర్వేశ్వరరావు కాలు తెగి కొంత దూరాన పడిన సంఘటన చోటుచేసుకుందని వారు తెలిపారు. ఢీ కొట్టిన అనంతరం ద్విచక్ర వాహనదారులు కొంత దూరాన ఎగిరి పడడంతో వారికి స్వల్ప గాయాలైనట్లు వారు తెలిపారు. ఈ సంఘటనపై బాధిత కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

# బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని కేశవాపూర్ గ్రామానికి చెందిన ఉప్పుల పద్మ గత కొన్ని రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ అనారోగ్యానికి గురి కావడంతో విషయం తెలుసుకున్న ములుగు ప్రియనేస్తం ట్రస్ట్ పింగిలి నాగరాజు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి బియ్యం, నిత్యావసర సరుకులను అందించి, మనోధైర్యంతో ఉండాలని భరోసా కల్పించారు. సహాయం చేసే దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కుతుబుద్దీన్, కొడకండ్ల చలం, శృంగారపు శంకర్, రుద్రోజు పుల్లయ్య పాల్గొన్నారు.

# బొగ్గుల వాగు బ్రిడ్జి నిర్మాణంతో తీరనున్న గిరిజనుల కష్టాలు

**ములుగు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** ములుగు మండలం లోని లోతట్టు ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు గుదిబండగా మారిన బొగ్గుల వాగు పై హై లెవెల్ వంతెన నిర్మాణానికి నిధులు రూపాయలు 20 కోట్లు మంజూరైనట్లు తెలిసింది. ఈ మేరకు గత కొద్ది నెలల క్రితం మంత్రి సీతక్క బ్రిడ్జి నిర్మాణానికి ఫౌండేషన్ స్టోన్ సైతం వేయడం జరిగింది. గత కొన్నేళ్ల గా లోతట్టు గిరిజన గ్రామాలకు వెళ్లాలంటే వర్షాకాలంలో బొగ్గుల వాగు ఉప్పొంగి ప్రవహించేది. ఈ వాగు దాటుతున్న క్రమంలో కొంతమంది వరదలో కొట్టుకుపోయి చనిపోవడం జరిగింది. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తయితే లోతట్టు గిరిజన గ్రామాలకు ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. వర్షాకాలం అయినందున పనులు ప్రారంభించక ఆలస్యం జరుగుతున్నట్లు తెలిసింది.



# పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్/వేలేరు సెప్టెంబర్20 (ప్రభాతవార్త)

:పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం వేలేరు ధర్మసాగర్ మండల కేంద్రాలలోని రైతు వేదికలలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేలేరు మండలానికి సంబంధించిన 13మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 13లక్షల 1 వేయి 508రూపాయల విలువగల చెక్కులను 19మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 5లక్షల 77వేల విలువగల చెక్కులను ధర్మసాగర్ మండలానికి సంబంధించిన 21మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 21లక్షల 2వేల 446రూపాయల విలువగల చెక్కులను 41మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 12లక్షల 38వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాని ఎమ్మెల్యే గా ఎన్నికైన 21నెలలోనే 1026కోట్ల అభివృద్ధి నిధులు తీసుకురాగాలిగాను అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మాత్రమే సాధ్యం అయిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇరు మండలాల తహసీల్దార్ లు ఎంపీడీవో లు ఏవో లుఇతర అధికారులు మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

*సెప్టెంబర్ 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:హనుమకొండ చారిత్రక వేయి స్తంభాల ఆలయం వద్ద రాష్ట్రస్థాయి బతుకమ్మ వేడుకల ప్రారంభోత్సవ ఏర్పాట్లను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద చేస్తున్న ఏర్పాట్లను మున్సిపల్, పోలీస్, విద్యుత్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డిసిపి షేక్ సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి వివిధ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేసి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుద్దీపాలను అమర్చాలని, తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. బతుకమ్మ ఉత్సవంలో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొంటారు కాబట్టి మహిళా పోలీసులు ఎక్కువ



సంఖ్యలో బందోబస్తులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఏసీపీ నరసింహారావు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఏకశిల కాన్సెప్ట్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు

*సెప్టెంబర్ 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:తెలంగాణ ఆడపడుచుల విశిష్ట పండుగైన బతుకమ్మ అత్యంత వైభవంగా హనుమకొండ రెడ్డి కాలనీలోని ఏకశిలా కాన్సెప్ట్ స్కూల్లో ఉత్సవాలు నిర్వహించారు. నేడు విద్యార్థినిలు రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి సుందరంగా అలంకరించి పాఠశాల ఆవరణలో బతుకమ్మ ఆటను చప్పట్లతో సంప్రదాయ ఉయ్యాల పాటలు ఆలపిస్తూ విద్యార్థులు బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను దాని నేపథ్యాన్ని వివిధ రకాల పూలను వాటి వినియోగం



వెనుక ఉన్న విశిష్టతను ఆరోగ్య విషయాలను వివరించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వప్న రెడ్డి , ఉపాధ్యాయులు శోభ, జయ, హరిత, పావని, విజయలక్ష్మి, సుకన్య విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు ఎంగిలిపువ్వు బతుకమ్మ పాఠశాలలకు నేటి నుంచి సెలవులు

కిక్కిరిసిన బస్టాండ్ మార్కెట్లో పూల సందడి


*(పరకాల ప్రభాత వార్త)*

తెలంగాణ సంస్కృతికి ప్రతి రూపంగా నిలిచే బతుకమ్మ వేడుకలు ఆదివారం ప్రారంభంకానున్నాయి.ప్రకృతిని దేవతగా కొలుస్తూ సాగే ఈ వేడుకలు మహాలయ అమావాస్య నాడు ప్రారంభమై తొమ్మిది రోజులు కొనసాగనున్నాయి. గౌరమ్మను ఒక్కోరోజు ఒక్కో పేరుతో తీరొక్క పూలతో పూజించి మహిళలు బతుకమ్మల చుట్టూ ఆడిపాడనున్నారు. బతుకమ్మ సందర్భంగా శనివారం పరకాల పట్టణంలో ప్రజలు పూల కొనుగోళ్లతో సందడి చేశారు. అదేవిధంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. అందుకు భక్తులు డివిజన్ వ్యాప్తంగా మండపాలను సిద్ధం చేశారు. అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం చేయనున్నారు. ఈనెల 21 నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. దీంతో శనివారం ఆయా పాఠశాలల్లో విద్యార్థినులు బతుకమ్మ ఆడి సంబరాలు చేసి ఇంటి బాటపట్టారు. దీంతో బస్టాండ్, ముఖ్య కూడళ్లలో రద్దీ కనిపించింది. ఆదివారం ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు ఉండటంతో మహిళలు పుట్టింటికి పయనమయ్యారు. రద్దీ ఎక్కువగా ఉండటంతో ఆర్టీసీ అధికారులు వివిధ రూట్లలో అదనంగా బస్సులు నడిపారు. బస్సులన్నీ కిక్కిరిసి నడిచాయి. పల్లెపల్లెనా పూలసింగిడి.. ఆదివారం నుంచి పల్లెపల్లెనా పూలసింగిడి పులకించనుంది. పూలను కొలిచే పుణ్యమైన బతుకు పండుగలో పాల్గొనేందుకు ఇప్పటికే ఆడబిడ్డలు తమ తల్లిగారిళ్లకు చేరుకున్నారు. తంగేడు, గునుగు పూలకు కొరత ఏర్పడడంతో మార్కెట్లో వీటికి డిమాండ్ పెరిగింది. కిలో బంతిపూలు రూ. 150.ల చొప్పున విక్రయిస్తుండగా గునుగు పూలు, తంగేడుపూలు రూ.50.లకు నాలుగు కట్టల చొప్పున విక్రయించారు. అదే విధంగా చామంతి పూలు, టేకు, బంతి పూలు భారీ స్థాయిలో అమ్ముడుపోయాయి. కొనుగోలుదారులతో బస్టాండ్ చౌరస్తా, కూరగాయల మార్కెట్ కిక్కిరిసిపోయింది.

## విద్యార్థినిని అభినందించిన దాస్యం

*సెప్టెంబర్ 20 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)*

కాజీపేట బృందావన్ కాలనీకి చెందిన అరికిళ్ల కనకయ్య, కూతురు అరికిళ్ల నిస్సీ కి ఇటీవల ప్రభుత్వ వైద్య కళాశాల సిద్దిపేట నందు అడ్మిషన్ పొందగా. ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ శనివారం రోజున వారి ఇంటికి వెళ్లి



అభినందించారు. శాలువా తో సత్కరించారు. మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. వైద్య విద్య మహోన్నతమైనదని, ప్రజల ప్రాణాలు కాపాడే శక్తి వైద్యులకు ఉందని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నం మధు, బీఆర్ఎస్ శ్రేణులు సోని, మహమూద్, రామ్ చందర్, శేఖర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు




## విద్యారంగాన్ని విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

*సెప్టెంబర్ 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్. యు) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శనివారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని కాళోజి జంక్షన్ వద్ద గల కామ్రేడ్ జార్జిరెడ్డి భవన్ నందు జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం వెంకటరెడ్డి, ఎ సాంబ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విద్యారంగాన్ని విస్మరిస్తున్నారు. విద్యారంగంపై అనేక హామీలు గుప్పించిన పాలకులు నేటికీ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించడంలో విఫలమయ్యారు. విద్యాశాఖను తన వద్దనే పెట్టుకొని సరికొత్త అభివృద్ధితో విద్యారంగాన్ని తీర్చిదిద్దుతానని చెబుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల ఫైలులకు స్కాలర్‌షిప్స్, రియంబర్స్మెంట్స్ సమస్యపై పెండింగ్ లో ఉన్న మొత్తం బకాయిలను విడుదల చేయకుండా దశలవారీగా 600 కోట్లు, 500 కోట్లు విడుదల చేస్తం అనటం విద్యార్థులను మోసం చేయటమే. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చెల్లించాల్సిన బిల్లులు నేటికీ పెండింగ్ లోనే ఉన్నాయి. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. సతీష్, అర్ రంజిత్, సహాయ కార్యదర్శి మిస్రిన్ సుల్తానా, కె గణేష్, రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ, అర్జున్, జె గణేష్, కళ్యాణ్, రాజు, సుమన్, సైదులు పాల్గొన్నారు.

## వికలాంగుల చేయూత పెన్షన్ దార్ల మహాధర్నా



*ధర్మసాగర్ సెప్టెంబర్20 (ప్రభాతవార్త):*

శనివారం చేయూత పెన్షన్ దారులతో ధర్మసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఎం.ఆర్.పి.ఎస్ విహెచ్పిఎస్ సి పి హెచ్ పి ఎస్ నాయకులు కందుకూరి సోమన్న మాదిగ ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల హనుమకొండ జిల్లా ఇన్చార్జి ఆధ్వర్యంలో ధర్మసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి ఎం ఆర్ పి ఎస్ ధర్మసాగర్ మండల ఇన్చార్జి గంగారపు శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరు సోమన్న మాదిగ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6000 చేయుత పెన్షన్ దారులకు 4000 వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు 4000 నుండి 6000 వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత కార్మికులు గీతా కార్మికులు బీడీ కార్మికులు చేయూత పెన్షన్ దారులకు 2000నుండి 4000 ఇస్తానని ఎన్నికలో హామీ ఇచ్చి ఇప్పటికి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారం లోకి వచ్చి 22 నెలలు గడిచిపోయిన ఇప్పటివరకు వారికి పెన్షన్ పెంచలేదని నూతనంగా పెన్షన్ దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని విమర్శించారు. కండరాల క్షీణత కలిగిన వారికి 15000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షన్ పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగ చేయూత పెన్షన్ దార్ల ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్మసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు పెన్షన్ దారులతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేయూత పెన్షన్ దారులు నక్క ప్రమీల మాచర్ల బాబు గంట లక్ష్మి చిలుక రాజు నక్క ప్రమీల నక్కరత్నం చింత దేవయ్య ఆరోగ్యం చిలుక శాంతమ్మ సోంపల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ధర్మ రసాగర్ మండల అధ్యక్షుడు సింగారపు అన్వేష్ మాదిగ ధర్మసాగర్ మండలం ఉపాధ్యక్షులు చిలక రాజు ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# అరవింద పబ్లిక్ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 20, ప్రభాత వార్త**

వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలోని అరవింద పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నర్సయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే మరెక్కడా లేని విధంగా ప్రకృతిలో దొరికే పువ్వులను పూజించే పండుగ తెలంగాణలో మాత్రమే జరుపుకుంటామని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. ప్రకృతిలో దొరికే తీరొక్క



పూలతో బతుకమ్మలను పేర్చి ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ప్రకృతి పండుగ. ఇది ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి మొదలు తొమ్మిది రోజుల పాటు ముస్తాబయ్యే బతుకమ్మ సాక్షాత్తు అమ్మవారి స్వరూపమేనని భావిస్తారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి అందులో గౌరీదేవిని అలంకరించి పాటలు పాడుతూ నృత్యం చేస్తూ తొమ్మిదో రోజున బతుకమ్మలను చెరువులలో నిమజ్జనం చేస్తారు. ఈ పండుగ ముఖ్య ఉద్దేశం పార్వతి దేవిని ఆశీర్వాదం కోరడం ప్రకృతికి కృతజ్ఞతలు తెలియజేయడమని తెలిపారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మలను పేర్చుకొని వచ్చి ఒకచోట పెట్టి వాటి చుట్టూ చప్పట్లు కోలలతో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ బతుకమ్మ వేడుకలను అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు కె అశ్విని, ఎ నర్మద, కె దివ్యశ్రీ, ఎ సుష్మిత, ఎం రమ్య, పి స్రవంతి, అఫ్రీన్, జి బాలప్రభ, కె గౌతమి, జి లీనాశ్రీ, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త**

రాబోయే బతుకమ్మ పండుగ పురస్కరించుకుని వరంగల్ లోని ఏకశిలా హై స్కూల్ లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థిని విద్యార్థులు అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి తంగేడు, బంతి, చామంతి, గునుగు, గోరంట తో సహా రకరకాల పూలతో బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖాజీపేట ఏ సి పి ప్రశాంత్ రెడ్డి మరియు హసన్పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వట్టె చెరాలు పాల్గొన్నారు. విద్యార్థుల బతుకమ్మ వేడుకల తర్వాత ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని తెలిపారు. తెలంగాణ పండుగలు మనిషికి మనిషికి మధ్య ఆత్మీయతకు సంబంధించినవి ,



కావున మన సాంప్రదాయాలు సంస్కృతులు ముందు తరం కూడా తెలియాలంటే పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి, వాటి ఔన్నత్యాన్ని విశిష్టతను తెలుపుతూ వాటి ఉనికిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైన ఉంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రశాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచేది బతుకమ్మ పండుగ అని, తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక మరియు బంధాలను అనుబంధాలను గుర్తు చేస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగని తెలిపారు. ముఖ్యంగా బతుకమ్మ పాటల్లో తెలంగాణ సంస్కృతి ప్రతిబింబిస్తుంది. పేద ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఒకచోట చేరి ఆడి పాడి సంతోషంగా జరుపుకునే అందమైన అద్భుతమైన పండుగ ప్రపంచంలోనే బతుకమ్మ పండుగ ఒకటే అని చెప్పడం తెలంగాణకే గర్వకారణం. ఏకశిల అడబిడ్డలందరు తిరొక్క పువోల్లె, తిరొక్క దుస్తుల్లో అందంగా తయారై వారి చక్కని నృత్యాలు చేయడం తనను అలరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్ జి సువిజా రెడ్డి , వైస్ ప్రిన్సిపల్ కే స్వర్ణ రాజు , రాంప్రసాద్ , పవన్ ధనలక్ష్మి ు, సునీత, ప్రియాంక , రసజ్ఞ , మాధవి, మరియు మిగిత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖిలావరంగల్ నూతన తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఎండి ఇక్బాల్

**వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 20 : ప్రభాత వార్త**



వరంగల్ నగరంలోని ఖిలావరంగల్ మండల నూతన తహశీల్దారుగా ఎండి ఇక్బాల్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ శ్రీకాంత్ వరంగల్ మండల తహశీల్దారుగా బదిలీ కాగా వరంగల్ తహశీల్దారుగా పనిచేస్తున్న ఎండి ఇక్బాల్ ఖిలావరంగల్ మండల తహశీల్దారుగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ డిప్యూటీ తహశీల్దార్ డి రమేష్, సీనియర్ అసిస్టెంట్ స్వర్ణ, ఆర్ఐ లు కీర్తన్, ఆనంద్, జూనియర్ అసిస్టెంట్లు, గ్రామ పరిపాలన అధికారులు, సిబ్బంది నూతన తహసిల్దార్ ఇక్బాల్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఈ నెల 23 న మేడారానికి సీఎం రేవంత్

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త**

వచ్చే జనవరిలో తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర జరగబోతున్న దృష్ట్యా అక్కడ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు.. ఏర్పాటను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు అభివృద్ధి పనులపై సలహాలు సూచనలు చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి.. సి ఎం పర్యటన ఖరారైనట్లు శనివారం రాత్రి సీఎంఒ వర్గాలు వెల్లడించాయి

## ఏఐ యుగంలో కూడా బతుకమ్మ పండుగకు ప్రాధాన్యత

**- ఎంపీ కడియం కావ్య**

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :**



ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఏఐ) యుగములో కూడా తెలంగాణ సంస్కృతిలో అత్యంత ప్రాధాన్యత గల బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని హన్మకొండ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో మహిళా గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు డాక్టర్ కావ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచం ఏఐ యుగములో పయనిస్తున్నప్పటికీ తరతరాలుగా వారసత్వంగా వస్తున్న మన సంస్కృతి సాంప్రదాయాలను ముఖ్యంగా తెలంగాణలో బతుకమ్మ పండుగకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని ఆడబిడ్డలు అందరూ ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగని ఆమె అన్నారు. కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ ఒక భాగం అన్నారు. కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ బి.రమ, డాక్టర్ సుకుమారి మాట్లాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి మాట్లాడుతూ తెలుగింటి మహిళలు ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రెహ్మాన్, మహిళా గ్రీవెన్స్ సెల్, సాంస్కృతిక కమిటీ అధికారులు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## పెన్షన్ పెంపుకై ధర్నా

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్ల పెంపుకై పెన్షన్ దారులు ధర్నా చేపట్టారు. శనివారం రోజున ఎమ్మార్పీఎస్ నాయకుల మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ 6000కు, వృద్ధుల పెన్షన్ 4 వేలకు పెంచాలని, బీడీ కార్మికులకు, కండరాల క్షీ ణత కలిగిన వ్యాధిగ్రస్తులకు పెన్షన్ అమలు చేయాలని మండల పరిధిలోని పంచాయతీ కార్యాలయాలఎదుట ధర్నా చేపట్టి పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రం అందజేశారు. బిహెచ్ఎస్ జిల్లా నాయకులు కొంద్ర సత్యం పెండ్యాల కుమారస్వామి రంగు సంపత్ దాసరి రాజు కూన కుమారస్వామి కాసవేణి కుమారస్వామి గిరవైన వెంకటరాజ్యం సదానందం తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

## పూల వ్యర్థాలతో కంపోస్ట్ తయారీ చేసేలా చర్యలు

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పెట్ పార్క్**

**బాల సముద్రం మార్కెట్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి సందర్శన**

**వరంగల్ బ్యూరో ,20 సెప్టెంబర్ , ప్రభాత వార్త**

పూల వ్యర్థాలతో కంపోస్ట్ తయారీ చేసేలా చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం హన్మకొండ పరిధి బాలసముద్రం లోని పెట్ పార్క్ తో పాటు మార్కెట్ ప్రాంతం లో కమిషనర్ క్షేత్ర స్తాయి లో సందర్శించి సమర్థవంతం చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ కమర్షియల్ చెత్త సేకరణ వాహనాలకు టైం షెడ్యూల్ ను ఏర్పాటు చేసి సూచించిన సమయానికి వాహనాలు వచ్చి చెత్తను సేకరించే విధంగా స్ట్రీమ్ లైన్ చేయాలని వీధి వ్యాపారులు వ్యాపారాలు చేసుకొని వెళ్లి పోయే క్రమంలో పొగైన చెత్త వ్యర్థాలను అలాగే వదిలి వెళ్ళిపోకుండా గార్బేజ్ లో వేసే వెళ్ళే విధంగా చర్యలు చేపట్టాలని డ్రైన్ ల నుండి తొలగించిన వ్యర్థాలను 24 గం.లోగా తొలగించాలని బతుకమ్మ పండుగ సందర్భంగా పెద్ద మొత్తంలో పూలను వినియోగిస్తారని మిగిలి పోయిన పూల వ్యర్థాలను సేకరించడం కోసం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి సేకరించి అట్టి ఉత్పత్తులతో కంపోస్టు ఎరువు తయారు చేసేలా చూడాలని బాలసముద్రం మార్కెట్ లో ఉత్పతి అయ్యే కూరగాయల వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని మార్కెట్ పక్కన గల రోడ్డు సమస్య గురించి టౌన్ ప్లానింగ్ అధికారులు రిపోర్ట్ అందజేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారుల పనుల ప్రగతిపై సమీక్ష

*జనగామ టౌన్, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త) :*
శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జాతీయ రహదారుల పనుల ప్రగతిపై హైదరాబాద్ నుండి రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ



రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. జిల్లా నుండి అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్‌తో కలిసి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని దుద్దేడలో 365 బి జాతీయ రహదారి పనులు సాఫీగా కొనసాగుతున్నట్లు కలెక్టర్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీకి వివరించారు. 51శాతం పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పనులు సజావుగా జరుగుతున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓ గోపిరామ్, జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.


## హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ మండల అధ్యక్షునిగా ఐలయ్య

*రఘునాథపల్లి, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త) :*
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రఘునాథపల్లి మండల అధ్యక్షునిగా నిడిగొండ గ్రామానికి చెందిన బొంగు ఐలయ్యను శనివారం నియమించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో పదవీబాధ్యతలు అప్పగించిన హెడ్‌వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ మాధవ్, హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరకొండ సతీష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనశక్తి వంచన లేకుండా బాధితులకు న్యాయం జరిగే విధంగా, మానవ హక్కులకు భంగం కలగకుండా హెడ్‌వర్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరపున పోరాటం చేస్తానని అయన తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఐలయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## పెన్షన్లు వెంటనే పెంచాలని జీపీ ముందు నిరసన

*నర్మెట, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త) :*
వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, వృద్ధులకు అందిస్తున్న పెన్షన్లను వెంటనే పెంచాలని, నూతనంగా దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ తక్షణం పెన్షన్లను మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు చుంచురాజు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు పెన్షన్ దారులతో కలిసి శనివారం నర్మెట మండలం వెల్దండ గ్రామపంచాయతీ ముందు నిరసన తెలిపారు. అనంతరం కార్యదర్శి అనిల్‌రెడ్డికి వినతిపత్రం అంద జేశారు. నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, సిహెచ్పిఎస్, విహెచ్పిఎస్, ఎంఎస్పి నాయకులు కీర్తి ప్రభాకర్, కళ్యాణ్, రాజు, చరణ్ కుమార్, తాడూరి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కోడూరు శివకుమార్‌గౌడ్ ఆర్థికసాయం అందచేత

*బచ్చన్నపేట, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త) :*
మృతుడి కుటుంబానికి కోడూరి శివకుమార్ ఆర్థిక సహాయం అందించారు. బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన బందెల రమేష్ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకని వారి ఇంటికి వెళ్లి



కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలకు కోడూరు శివకుమార్ గౌడ్ రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. పేద కుటుంబాలకు ఆర్థికసాయం చేయడమే పనిగా పెట్టుకున్న కోడూరు శివకుమార్‌గౌడ్ పేదకుటుంబం అయిన రమేష్ కుటుంబానికి ఇంతకుముందు కూడా అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా ఆర్విఎం ఆసుపత్రికి వెళ్లి తనవంతుగా ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కులసంఘం పెద్దలు చెవుల నరసయ్య, జవాజి నర్సింహులు, బందెల లక్ష్మీపతి, వంగపల్లి అశోక్, చెవుల కుమారస్వామి, జవ్వాజి ఆదినారాయణ, చెవుల ప్రశాంత్, గునుగంటి అశోక్, చెవుల నాగరాజు, చెవుల ప్రవీణ్, శంకరయ్య, చెవుల బాలకిషన్, మాజీ ఎంపిటిసి మల్ల సిద్ధిరాములు, బింగి భరత్, ఎంటె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్‌యోజన గృహ పై సర్వే

*బచ్చన్నపేట, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త) :*
ప్రధాన మంత్రి ఆవాస్ యోజనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో గృహసహాయం కోసం అర్హులైన లబ్ధిదారులను గుర్తించడానికి సర్వే



నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మమత బాయ్ తెలిపారు. శనివారం ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో గృహసహాయం కోసం అర్హులైన లబ్ధిదారులను గుర్తించడానికి, పథకం అమలును క్రమబద్ధీకరించడానికి ఒక మొబైల్ అప్లికేషన్, సర్వే చొరవ అయిన ఆవాస్ సర్వే నిర్వహించబడుతుంది. ఈసర్వే ద్వారా ప్రభుత్వ ఏజెన్సీలు స్వీయసర్వేలు, గ్రామ పంచాయతీల్లో నియమించబడిన సర్వేయర్ల ద్వారా సేకరించిన సమాచారాన్ని ఉపయోగించి లబ్ధిదారుల అర్హతలను తనిఖీ చేస్తారని తెలిపారు.

## పాఠశాలల్లో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు

*నర్మెట, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త) :*
దసరా సెలవులను పురస్కరించుకొని నర్మెట మండలంలోని పాఠశాలల్లో ముందస్తుగా బతుకమ్మ పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తీరొక్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలకు పూజలు నిర్వహించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో ఆటలు ఆడి, పాటలు పాడి సమీపంలోని చెరువు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం మాన్సింగ్ తండా, బొమ్మకూరు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థినులకు ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు.



జనగామ వార్త

## బాల్యమిత్రుల ఆర్థికసాయం

*బచ్చన్నపేట, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త) :*
టెన్త్-2002 బ్యాచ్ మిత్రుడు బందెల రమేష్ అనారోగ్యంతో



మరణించగా. మిత్రుడు పేదకుటుంబం కావడంతో అతడి బాల్యమిత్రులు అంత్యక్రియలకు రూ.15వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వేముల లక్ష్మణ్‌గౌడ్, వంచ వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, బాలకృష్ణ, కనకరాజు, భాస్కర్, ధనంజయ్, నర్సింహులు, కుమార్, బాలరాజు, కిష్టయ్య, రవి రాములు, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులలో భద్రత చర్యలు తీసుకోవాలి

*నర్మెట, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త) :*
బ్యాంకులలో మరిన్ని భద్రత చర్యలు తీసుకోవాలని సిఐ ఎం.అబ్బయ్య అన్నారు. నర్మెట మండలకేంద్రంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా డిసిసి



బ్యాంకులను ఎస్ఐ ఎన్.నరేష్‌తో కలిసి శనివారం పరిశీలించిన ఆయన మేనేజర్లు నందిని విశ్వనాథులకు పలు సూచనలు చేశారు. బ్యాంకుల పరిసరాలను అలారం సిస్టమ్‌ను లాకర్ రూమ్‌ను సీసీటీవీలను పరిశీలించిన ఆయన అదనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రాత్రి సమయంలో సెక్యూరిటీ గార్డ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. వినియోగదారులకు ఇబ్బందులు రాకుండా చూడాలని వారికి సూచించారు.

## దసరా సెలవులను" కచ్చితంగా పాటించాలి

### చందర్ లాల్ నాయక్ చౌహన్

*సెప్టెంబర్ 20 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవులను 21092025 నుండి 03 102025 వరకు ప్రకటించాయి. ఈ సెలవులను ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, అన్ ఎయిడెడ్ పాఠశాలలు, గురుకులాలు, మోడల్ స్కూల్ మరియు ప్రైవేట్ పాఠశాలలకు వర్తిస్తాయి. కావున దయచేసి అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వం ప్రకటించిన "దసరా సెలవులను" కచ్చితంగా పాటించాలని. సెలవులలో ఎలాంటి ప్రత్యేక తరగతులు మరియు ప్రైవేట్ టీచర్ల తోటి వర్క్ షాప్ అని నిర్వహిస్తే తప్ ట కమిటీ సభ్యులు విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకుపోయి. ఆయా ప్రైవేట్ పాఠశాలలపై కఠినమైన చర్యలు తీసుకునే వరకు విశ్రమించదని. ఈ సందర్భంగా తప్ ట, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, చందర్ లాల్ నాయక్ చౌహన్ ప్రవేట్ పాఠశాల యాజమాన్యానికి హెచ్చరించారు.

# విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నతులుగా ఎదుగాలి

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**




నర్సంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నతులుగా ఎదగాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాల అనుసార ప్రకారము వరంగల్ శనివారం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ (బాలికల) నర్సంపేట నందు స్ఫూర్తి కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసి స్ఫూర్తి కార్యక్రమంలో మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు భారతదేశానికి భావి పౌరులు కాబట్టి వారికి తెలువవలసిన కొన్ని మెళుకువలు అందులో ప్రధానంగా శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం, ఆర్థిక సమస్యలపై అవగాహన ఆరోగ్యము పౌష్టికాహారము అలవర్చుకున్నట్లయితే మంచి పౌరులుగా తయారవుతారని తెలిపారు. విద్యార్థులు స్వీయ అవగాహన, నైపుణ్యాలు, తోటి వారిపై సానుభూతి, సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రవర్తించాలని తెలిపారు. భావవ్యక్తీకరణ సరళంగా, సృజనాత్మకమైన ఆలోచనలు, తర్కబద్ధమైన ఆలోచనలు ఉండాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సమస్యలను సాధారణంగా పరిష్కరించుకోవాలికానీ, మానసిక ఒత్తిడికి గురికాకుండా, వారు ఎలాంటి ఉద్వేగం చెందకుండా, సూసైడ్ అటెంప్ట్ చేయకుండా, ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కారం మార్గాన్ని తెలుసుకోవాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు వారి పరీక్షల పైన ,వ్యక్తిగత సమస్యల పైన, సంక్షిప్తమైన ఆలోచనతో, ఆరోగ్యము పౌష్టిక ఆహారంపై అవగాహన కలిగి పాటించాలని సూచించినారు. సమయస్ఫూర్తితో, విశ్లేషించకుండా సంఘర్షణకు లోనవుతున్నారు. అట్టి విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల , ఉపాధ్యాయుల, తోటి స్నేహితుల సలహాలు తీసుకొని సంఘములో గౌరవంగా జీవించడానికి ప్రయత్నం చేయాలి. వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం టెలిమానస్ అనే ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు మానసికంగా కౌన్సిలింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ఎవరైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వారు 14416 నెంబర్ను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపూర్‌పేట డాక్టర్ అరుణ్ చంద్ర , ఎం ఎల్ హెచ్పి డాక్టర్ శ్రవణ్ కుమార్, అందులో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్ , సిసి నాగరాజ్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వికలాంగులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం



నల్లబెల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

వికలాంగులు, వృద్ధులు, వితంతువులను పట్టించుకోని రేవంత్‌రెడ్డి సర్కారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఎంఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్ధు మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం స్థానిక నల్లబెల్లి కేంద్రం పంచాయతీ కార్యాలయ ముట్టడి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/ ఇతర ఆసరా పెన్షన్స్ 4000/ తీవ్రవైకల్యం గల వికలాంగులకు 15000/ లు వెంటనే ఇవ్వాలి ఆమె ఇచ్చిన తేదీ నుండి బకాయిలతో సహా చెల్లించాలి ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్నా కొత్త పెన్షన్ దారులందరికి దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి మంజూరు చేయాలి ఎన్నికల హామీ ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో, సంస్థలలో సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం నాలుగు శాతం ఉద్యోగాల భర్తీ చేయాలి వికలాంగులు రోస్టర్లు 10లోపు సవరించాలన్నారు. ఎస్ ఆర్ డి జీవోను తక్షణమే ఇవ్వాలి గ్రేస్ కోడ్ ఉద్యోగాలలో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలి క్యారీ ఫార్వర్డ్ చేసిన ఉద్యోగాలకు భర్తీ చేయాలి ఎన్నికల హామీ ప్రకారం అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. ఆర్టీసీలో నాలుగు శాతం బ్యాక్లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలి ఆర్టీసీ వ్యాపార సముదాయంలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలి వికలాంగుల పిల్లలకు కార్పొరేట్ స్కూల్లో మరియు కాలేజీలలో ఉచిత ప్రవేశాలు కల్పించాలి అని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు పరికి రత్నం మాదిగ, మాల మహానాడు జిల్లా నాయకుడు బట్టు సాంబయ్య, విహెచ్పిఎస్ నాయకుడు ఈదునూరి విజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ నల్లబెల్లి టౌన్ అధ్యక్షుడు పరికి పవన్, ఎమ్మార్పీఎస్ నాయకుడు పోలెపాక అరుణ్, బొట్ల దయాకర్, ఎనుగందుల విజయ్, శ్రీకాంత్, జ్యోతి, లునావతి జ్యోతి, తారమ్మ, కవిత, సరూప, అరుణ పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ఆధ్వర్యంలో సేవా పక్షం కార్యక్రమం



నర్సంపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సేవా పక్షం కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపు, జిల్లా అధ్యక్షులు పిలుపు మేరకు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం శనివారం వరంగల్ జిల్లా నర్సంపేట లోని సర్వాపురం హనుమాన్ టెంపుల్ బూత్ నెంబర్179 నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో సర్వాపురం పరిసర ప్రాంతాలలో గల హనుమాన్ టెంపుల్‌లో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ పట్టణ నాయకులతో కలిసి చీపురు పట్టి హనుమాన్ గుడి ప్రాంగణంలో శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు. ప్రధాని మోదీ భారతదేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. సబ్కా సాథ్ – సబ్కా వికాస్ అనే నినాదంతో దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు అవకాశాలు, కృషి చేసి కృషివేత్తలకు మద్దతు – ప్రతి రంగంలో అపూర్వమైన మార్పులు తీసుకొచ్చారు. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాల ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలో ముందంజలో నిలిపారు.మోదీ దృష్టి దృఢ సంకల్పం వల్లే నేడు భారతదేశం ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా అవతరించింది. ఆయన నాయకత్వంలో దేశం సాధించిన విజయాలు ప్రతి భారతీయుడికి గర్వకారణం. మేము కూడా మోడీ గారి ఆశయాలను అనుసరించి ప్రజాసేవలో కొనసాగుతాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ ,బీజేవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పు దయాకర్, నియోజకవర్గ యువ మోర్చా మాజీ కన్వీనర్ మనీష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, వరంగటి రాజ్ కుమార్ సీనియర్ నాయకులు కొనుగోటి రవీంద్ర చారి, ముత్యాము శ్రీనివాస్ , మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# యాదవ కులస్తుల భూములను రక్షించాలి

నెక్కొండ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



నెక్కొండ మండలం పత్తిపాక గ్రామానికి చెందిన యాదవ కులస్తులు ఉమ్మడి ఆస్తి (తమ పూర్వీకుల) భూముల రక్షణ కోసం అధికారుల దృష్టికి ఫిర్యాదు చేశారు. సమాజానికి తెలియపరచడం గూర్చి.మా గ్రామానికి చెందిన యాదవ కులస్తులు పూర్వం నుండి గొర్రెల మేత కోసం ఉంచుకున్న కంచెలపై అన్యాయంగా ఇతరులు ఆక్రమణ ప్రయత్నాలు చేస్తున్న కారణంగా మేము తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే నంబర్లు 2, 4,5, 6, 92/1, 92/1/5, 92/1/3, 93, 94, 95లో కలిపి సుమారు 14 ఎకరాల భూములు మా వంశ సమాజపు సామూహిక భూములు. ఈ భూములు మా సమాజ అవసరాలకు మాత్రమే ఉపయోగపడుతున్నాయి. కానీ ఇటీవల కొందరు వ్యక్తులు అనగా బొల్లెబోయిన వీరస్వామి, బొల్లెబోయిన సాయమ్మ, బొల్లెబోయిన మహేష్, గండ్రకోటి బుచ్చయ్య, బొమ్మెరబోయిన ఉప్పలయ్య అను వారు బోగస్ రికార్డులు సృష్టించి, రిజిస్ట్రేషన్లు చేయించుకొని మా భూములను దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారు.ఈ అన్యాయ చర్యలపై మేము జిల్లా కలెక్టర్,సంబంధిత రెవెన్యూ అధికారులకు, ఆ తరువాత ఆర్డీవో, తహశీల్దార్లకు ఫిర్యాదు సమర్పించామన్నారు. మా ఫిర్యాదుపై ఆర్డీవో దర్యాప్తు జరిపి రిపోర్టు సమర్పించాలని ఇప్పటికే ఆదేశించారు. అయినప్పటికీ ఇప్పటివరకు భూములు మాకు అప్పగించే చర్యలు కనిపించలేదు.మా యాదవ కులస్తులు ఉమ్మడి ఆస్తికి చెందిన భూముల కొరకై, వాటిలో అందరికీ సమాన హక్కు ఉందని తెలియజేస్తూ, ఇది ప్రత్యేకంగా ఒక్కరిదీ/కొందరిది మాత్రమే కాదని హెచ్చరిస్తూ, భూముల్లో సమాన వాటా పొందేందుకు న్యాయపరమైన పోరాటానికి సిద్ధంగా ఉన్నాము. ఆక్రమణదారులు ఎవరు అయినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కుల పెద్ద మనిషి బొల్లెబోయిన కొమురయ్య, గండ్రకోటి అనిల్ కుమార్, గండ్రకోటి వేంకన్న, కసరబోయిన సారయ్య,న్యాల దూడయ్య, బొల్లెబోయిన సురేష్, బొల్లెబోయిన అశోక్ న్యాల కొమురయ్య తదితరులు తెలిపారు.

# కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ఎంపిడివో డా.లెక్కల అరుంధతి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం శ్రమించాలన్నారు. విద్యార్థులు కాలంను వృదా చేయకుండా ప్రణాళికతో చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు 10/10 జీపీఏ సాధించాలన్నారు. సమయాన్ని వృదా చేయకుండా ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను శ్రద్ధగా విని తెలియని విషయాలను తెలుసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన చార్టులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, ఉపాధ్యాయులు సుశీల, విజయలక్ష్మి, సునిత, సంధ్యారాణి, మహేష్, ఎస్‌కే అహ్మద్, రజిని, జుమ్మిలాల్, లీలావతి, కరుణ, శ్రీనివాస్, పీడీ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ప్రభుత్వ కళాశాలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నాం

**కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి**

**భారీగా హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు**

**చిట్యాల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రైవేటు కళాశాలలకు దీటుగా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి స్పష్టం చేశారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు పేరెంట్స్ కమిటీ మీటింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీదేవి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. మండలం నుండి విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కళాశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధికి అందిస్తున్న సేవలు గురించి




విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. కళాశాలలో విద్యార్థుల క్రమశిక్షణ పట్ల, విద్యాభివృద్ధికి, లక్ష్యాల సాధన కోసం లెక్చరర్లు తీసుకుంటున్న ప్రత్యేక చొరవను వివరిస్తుండగా తల్లిదండ్రులు ఆసక్తితో విన్నారు. ఈ ఏడాది విద్యార్థుల ఆదర్శ శాతం పెంపుదల కోసం నూతనంగా ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని ప్రారంభించడం జరిగిందని ప్రిన్సిపాల్ చెప్పారు, ఈ విధానం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు మెసేజ్ రూపంలో హాజరు వివరాలు చేరుతాయని పేర్కొన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఫిజిక్స్ ఖాన్ అకాడమీ ద్వారా జేఈఈ మెయిన్స్, నీట్ కోచింగ్, స్మార్ట్ క్లాసులు నిర్వహణ జరుగుతుందని చెప్పారు. ఇంటర్మీడియట్ స్థాయిలో నూతనంగా వచ్చిన మార్పులు, నిధులు, ఖర్చుల వివరాలను విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ వివరించారు. తమ సిబ్బంది సమయపాలన, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహిస్తారని చెప్పారు. ప్రతి విద్యార్థి పై కేస్ స్టడీ గా విద్యా బోధన బోధిస్తున్నట్లు వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ కళాశాలలో నీ విద్యార్థులకు అందిస్తున్న విద్యావిధానాన్ని వివరిస్తుండగా తల్లిదండ్రులు ఆసక్తితో విన్నారు సమావేశంలో లెక్చరర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిట్యాల హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**ఎగిరి గెంతేసిన ఎంఈఓ, కాంప్లెక్స్ హెచ్ఎం ఊర్మిళా రెడ్డి**

**చిట్యాల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో బతుకమ్మ ముందస్తు సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ కోడెపాక రఘుపతి, సైన్ పాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళా రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు లు బతుకమ్మ పాటలకు అనుగుణంగా గెంతులేశారు. విద్యార్థినీలు ముందస్తు బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణలో సంబరాలు నిర్వహించారు. గంటపాటు సాగిన బతుకమ్మ వేడుకలు ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే బతకమ్మ సంబరాలను ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించుకోవాలని ఎంఈఓ కోడెపాక రఘుపతి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. కరస్పాండెంట్ రాజ్ మహమ్మద్ సైతం విద్యార్థినిలతో స్టెప్పులేసి ఆకట్టుకున్నారు.

# అక్రమ ఇసుక రవాణా దొంగలు అధికార పార్టీ నాయకులే

**మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకుల ధర్నా , రాస్తారోకో**

**చిట్యాల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

అక్రమ ఇసుక రవాణా చేస్తున్నది అధికార పార్టీ నాయకులేనని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ లు ఆరోపించారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో ధర్నా ,రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అల్లం రవీందర్,మాజీ జెడిటిసి గొర్రె సాగర్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై ఆయన సతీమణి గండ్ర జ్యోతి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. టేకుమట్ల మండలం బీఆర్ఎస్ నాయకుల అరెస్టును నిరసిస్తూ, ఇసుక అక్రమ రవాణాను



అరికట్టాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ధర్నా, రాస్తారోకో చేపడుతున్నట్లు చెప్పారు. అక్రమ ఇసుక రవాణా అదుపు చేయవలసిన అధికార పార్టీ నాయకులే అడ్డగోలుగా అర్ధ రాత్రులు, అడ్డు అదుపు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతూ ఇతర జిల్లాలకు తరలిస్తున్నారన్నారని మండిపడ్డారు. తిరిగి కాంగ్రెస్ నాయకులే రోడ్డెక్కి ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరు దయ్యాలు వేదాలు వల్లినట్లు ఉందని చమత్కరించారు. గ్రూపు రాజకీయాలతో గుడులు, బడుల పేరుల మీదుగా రాత్రింబవళ్లు అక్రమ ఇసుక రవాణాను తరలిస్తుంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదా అని ప్రశ్నించారు. ఇందుకు పూర్తి బాధ్యత ఎమ్మెల్యే వహించాలని డిమాండ్ చేశారు. తమ నేతలపై బురదజల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ చిట్యాల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, ఉపాధ్యక్షులు కాట్రేవుల కుమార్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ రాజేందర్, గౌడ్, మడికొండ రవీందర్ రావు, నాయకులు చిలుమల రమణాచారి, బైరం భద్రయ్య, ఏలేటి రాజు, పర్లపెల్లి భద్రయ్య, కొండ కృష్ణ ఏరుకొండ రఘు, పీసరి సురేష్, పోశాల రాజు, చిలుముల రాజేష్, బుర్ర నాగరాజు, శ్రీశైలం, ప్రభాకర్, రమేష్, వల్లబోజుల నరేష్, జంగ లక్ష్మన్ ,అరవింద్ బోళ్ల చందు, ఏలేటి వెంకన్న, , రమేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముట్టడి.

**చిట్యాల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆసరా పెన్షన్లను పెంచుతామని హామీలు ఇచ్చి వమ్ము చేసిందని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొడ్డి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు ఓదెలు మాదిగ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది 22 నెలలు గడుస్తున్న ఆసరా పింఛన్లను పెంచలేదని మండిపడ్డారు. తమ నేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆసరా పెన్షన్ల కోసం నిరంతరం ఉద్యమిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చి చిత్తశుద్ధిని చాటుకోవాలని ఆయన కోరారు. వీహెచ్పీఎస్ , ఎమ్మార్పీఎస్ నాయకులు విజయమ్మ, సరోజన, వనమ్మ, కొమురయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**భూపాలపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా ప్రారంభమ య్యాయి. ఈ కార్యక్రమానికి ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి ముఖ్య అతిథిగా హాజరై, బతుకమ్మ పండుగ వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయిణి, ఉపాధ్యాయులు బతుకమ్మ కార్యక్రమంలో ఆడటం, పాడటం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను తయారు చేసి, సాంప్రదాయ నృత్యాలతో సంబరాలు జరుపుకున్నారు.పర్సనల్ మేనేజర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుంది అని . ఈ పండుగలో మహిళలు మరియు బాలికలు పూలతో బతుకమ్మను అందంగా అలంకరించి, గౌరమ్మను పూజిస్తారాని, బతుకమ్మ పండుగ మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుంది అన్నారు . ఈ పండుగను ఉత్సాహంగా జరుపుకోవడం చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది అన్నారు . ఈ బతుకమ్మలను అలంకరించడం, ఆడటం, పాడటం ద్వారా మీరు మన సంస్కృతిని గౌరవిస్తున్నారన్నారు . ఇలాంటి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు కూడా అందించాలని మీ అందరినీ కోరుకుంటున్నాను అని తెలియజేశారు. ఈ పండుగ తెలంగాణలోని సామాజిక సామరస్యాన్ని, సంస్కృతిని ప్రతిబింబిస్తుందన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి.హెచ్ ఝాన్సీరాణి, ఉపాధ్యాయిణి, ఉపాధ్యాయులు, , విద్యార్థిని, విద్యార్థులు మరియు సిబ్బంధి పాల్గొన్నారు.

## వార్షిక క్రీడలను ప్రారంభించిన సర్వే అధికారి

**భూపాలపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలోని కృష్ణ కాలనీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా మైదానం లో 26వ వార్షిక క్రీడ పోటీలలో భాగంగా ఈ రోజు లాన్ టెన్నీస్ పోటీలను ఏరియా సర్వే అధికారి శైలేంద్ర కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వే అధికారి శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ... క్రీడలు కేవలం ఆనందం మాత్రమే కాదు, మన ఆరోగ్యానికి, శారీరక దృఢత్వానికి మరియు పట్టుదలకి ,దారితీసే మంచి మార్గం. ఈ రోజు మనం క్రీడల ప్రాముఖ్యతను మనస్పూర్తిగా గ్రహించి, పిల్లల నుండి పెద్దల వరకు అందరం క్రీడలను భాగస్వామ్యం చేసుకొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలన్నారు. క్రీడలు మన దేశ ఐక్యతను, సామాజిక సాంస్కృతిక విలువలను కూడా పెంపొందిస్తాయని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ ఈ క్రీడా స్ఫూర్తితో ప్రయాణం సాగిస్తూ తమ శారీరక, మానసిక శక్తిని, వెలువరించి, ఈ సందర్భంగా నిర్వహించబడుతున్న సింగరేణి సంస్థ క్రీడల ప్రోత్సాహానికి, యువ ఉద్యోగులలో ప్రతిభను వెలికితీసి కోల్ ఇండియా స్థాయిలో రాణించాలనే ఉద్దేశంతో, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో క్రీడల గౌరవ కార్యదర్శి పి.శ్రవణ్ కుమార్ , స్పోర్ట్స్ సూపర్వైజర్, వర్స శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పాక దేవయ్య, జనరల్ కెప్టెన్ మెడ.మల్లేశ్, లాన్ టెన్నీస్ కెప్టెన్ పి .శ్రీరాములు, నాగేశ్వర్ రావు, వివిధ క్రీడాల కెప్టెన్ లు తదితర క్రీడాకారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఘనంగా చుక్కల ఉదయ్‌చందర్ ప్రధమ వర్ధంతి

**-టిపిసిసి ఎస్టీ సెల్**

**రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకట్‌నాయక్**

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్20,ప్రభాతవార్త:

టిపిసిసి మాజి రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రముఖ న్యాయవాది చుక్కల ఉదయ్‌చందర్ ప్రధమ వర్ధంతిని టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక నర్సంపేట బైపాస్ నందు ఉదయ్‌చందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వెంకట్‌నాయక్ మాట్లాడుతూ మృదుస్వభావి, సీనియర్ నాయకులు ఈ రోజు మన మధ్య లేక పోవడం బాధాకరం అన్నారు. విద్యార్థి దశ నుండే ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని టిడిపి పార్టీలో క్రియాశీల నాయకులుగా ఎదుగుతూ వేం నరేందర్‌రెడ్డికి శాసనసభ్యునిగా అవకాశం వచ్చిన సమయంలో వారి విజయం కోసం ఆహర్నిశలు కృషిచేసి వారి విజయంలో కీలకపాత్ర పోషించారన్నారు. తాను న్యాయవాద వృత్తిలోనూ బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి ఎలాంటి ఫీజులు తీసుకోకుండా నిరుపేదలకు ఆసరగా నిలిచారన్నారు. వేం నరేందర్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుండి అన్నివర్గాలను కలుపుకొని తనదైన పాత్ర పోషించి గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషిచేశారన్నారు. వారి ఆత్మకు శాంతిచేకూరాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఘనపురపు అంజయ్య, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎడ్ల రమేష్, లింగాల వీరభద్రంగౌడ్, ప్రసాద్‌నాయక్, రాజుగౌడ్, పోతురాజు రాజు, శ్రీను, రాజేందర్‌గౌడ్, అరుణ్, గఫూర్, యాకుబ్, శంకర్‌నాయక్, శ్రీధర్, గిరిధర్ గుప్తా, దుర్గేష్, విజయ్, వెంకటస్వామి, చారి, ఇంద్రారెడ్డి, యుగంధర్, వెంకన్న, రాజు, దేవుడు, విజయ, లక్ష్మి, సరోజ, దేవి తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్20,ప్రభాతవార్త:



మహబూబాబాద్ బిల్డింగ్ అదర్ కన్స్‌ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా కోటేశ్వరరావు, తాడబోయిన శ్రీశైలం, కోశాధికారిగా కొండ ఉప్పలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. శనివారం సిఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ సమక్షంలో ఎన్నికలు జరిగాయి. నూతన ఉపాధ్యక్షులుగా కారపాటి వెంకన్న, ఎం.డి ఉస్మాన్, రాపోలు వీరన్న, అంకుష్, యాకన్న, సహాయ కార్యదర్శులుగా ముల్క మురళి, సుధాకర్, రాము, జడ శ్రీనులు ఎన్నికైయ్యారు.

**23న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా:** రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను ప్రైవేట్ ఇన్స్యూరెన్స్ సంస్థలకు అప్పగించడాన్ని నిరిసిస్తూ ఈ నెల 23న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టడం జరిగిందని ఈ ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# మెడికల్ స్టోర్ యజమానిపై కోతుల దాడి

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్20,ప్రభాతవార్త:

మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక నెహ్రూసెంటర్‌లో మెడికల్ స్టోర్ యజమానిపై కోతులు దాడికి దిగిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితె నెహ్రూసెంటర్‌లోని ఎస్.వి.ఎం మెడికల్ స్టోర్ యజమాని వెంకట్ యాదవ్ మెడిసిన్ కోసం స్థానిక బాలాజి మెడికల్ ఎజెన్సి వద్దకు వెళ్తున్న క్రమంలో ఎదురుగా కోతులు ఉండడంతో కొద్దిసేపు రోడ్డుపై నిల్చోని ఉండగా ప్రక్కనే ఉన్న బిల్డింగ్ పై నుండి ఒక కోతి ఒక్కసారిగా తలపై దూకి గాయపరిచింది. రక్తస్రావం కావడంతో స్థానిక ఆసుపత్రికి వెళ్లగా చికిత్స అందించి ఏడు కుట్లు పడ్డట్లు తెలిపారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

గార్ల,సెప్టెంబర్20,ప్రభాతవార్త:



మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ రాజు అధ్యక్షతన బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ గురించి పురాణ కథా ప్రచారంలో ఉందని పూర్వం ధర్మాంగుడనే రాజు అతని భార్య సత్యవతిలకు నురుగురు కుమారులని వీరు శత్రు రాజుల చేతిలో చనిపోవడం జరుగుతుందని రాజు,రాణిలు దుఖంతో తన సంపదను మొత్తం దానం చేఇస అడవులకు వెళ్లి తప్పు చేయగా మహాలక్ష్మి ప్రత్యక్షమై పరం కొరుకొంటుందని సంతానం పొగొట్టుకున్న మాకు నువ్వే సంతానంగా జన్మించాలని దంపతులు కొరుకుంటారు. వారికి శ్రీమహాలక్ష్మి జన్మించింది. కాబట్టి ఆమెకు ముని కన్యలు, ఋషి కన్యలు ఉయల కట్టి బతుకమ్మ అని పెడుతారు. అడవిలో పెరిగే గునుగు,తంగేడు,జిల్లేడు,బంతి పూలతో బతుకమ్మను పేరుస్తారు. తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. అద్యాపకులు నాగుర్, డాక్టర్ ఎం.రామ్మోహన్, డాక్టర్ చార్లీ,పున్నంచందర్, రాజేష్, సుందరయ్య, వీరన్న, స్వరూప రాణి, మేఘన, అనూష, లావణ్య, అద్యాపకేతరులు పద్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు

గార్ల,సెప్టెంబర్20,ప్రభాతవార్త:

గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ రాజకుమారి మాట్లాడుతూ విద్య ద్వారానే ఏదైనా సాధ్యమవుతుందని దానిని ఆయుధంగా ఎంచుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎస్సై రియాజ్ ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులకు యాంటీ డ్రగ్స్, ర్యాగింగ్ అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అప్పయ్య, ధనలక్ష్మి, చాంప్ల, రవీందర్, జోగ్య, సోమన్న, రాంబాబు, నాగేశ్వరరావు, సుజాత, శ్రీనివాస్, రాకేష్, రమణ, లక్మలాల్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు

**-జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. శనివారం జిల్లాలోని కురవి మండలంలోని పలు గ్రామాల్లో సందర్శించి రైతులకు పంటమార్పిడి ద్వారా ఆయిల్ ఫామ్ సాగు చేయాలని మెలైన యాజమాన్య పద్ధతులను వివరించారు. అంతర పంటలుగా రోజువారి అవరాల నిమిత్తం అన్ని కూరగాయాల పంటలను సాగుచేసుకోవాలన్నారు. నూతన రకాల సాగు, ప్రొట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనే పిచికారి, పసుపు అట్టాల వాడకం, పందిరిపై కూరగాయాల సాగు, ట్రెల్లిస్ మెథడ్‌లో టమాటా సాగు తదితర పద్ధతులను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరబాబు, అయిల్‌ఫెడ్ అధికారులు నాగరాజు, శంకర్, రైతులు నర్సింహరావు, సురేందర్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్20,ప్రభాతవార్త:



పంచాయతీ రాజ్ అధికారులు నిబద్ధతతో పనిచేయాలని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలన్నారు. జిల్లా కేంద్రం మీదుగా వెళ్లే ప్రధాన రహదారుల గుంతలను పూడ్చాలని, ప్రజల అవసరాల నిమిత్తం అవసరం ఉన్న చోట రోడ్ల నివేదికను ప్రభుత్వానికి పంపాలన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు అవసరం ఉన్న పనులు కూడా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యల్లో అధికారుల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఎఈలు, డిఈలు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం కోసం కృషిచేస్తా

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్20,ప్రభాతవార్త:



జిల్లాకేంద్రంలోని ఇందిరానగర్‌కు చెందిన ప్రకృతి జాతీయ అవార్డు గ్రహిత దైద హర్షిత్ తన చిన్నతనం నుండే పర్యావరణ పరిరక్షణ కోసం కృషిచేస్తూనే తన తండ్రి సహకారంతో ప్రకృతి వ్యవసాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపాడు. రసాయిన ఎరువులతో పండించిన పంటల వలన మానవులకు అనేక రకాల వ్యాదులు వస్తున్నాయని అదే ప్రకృతి వ్యవసాయం చేస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు.

## సేవా భావాన్ని పెంపొందించుకోవాలి

### ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి సిహెచ్ మదార్ గౌడ్

నెల్లికుదురు, సెప్టెంబర్ 20, ప్రభాతవా

విద్యార్థులు చదువుతోపాటు సేవాభావాన్ని పెంపొందించుకోవాలని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి సిహెచ్ మదార్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో 50 మంది వాలంటీర్లతో రామన్నగూడెం




గ్రామంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం శనివారం నాడు ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి సిహెచ్ మదార్ గౌడ్ హాజరై వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థి దశ నుంచి సేవా భావాన్ని పెంపొందించుకోవాలని, ఏడు రోజులపాటు జరిగే ప్రత్యేక శిబిరంలో గ్రామంలో ప్రధానంగా స్వచ్ఛభారత్, మొక్కల నాటడం, ఆరోగ్య శిబిరం, మూఢనమ్మకాలు, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ క్రైమ్, కెరీర్ గైడెన్స్ రోడ్డు భద్రత వంటి అంశాలపై అవగాహన సమావేశంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఎ. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉత్తమ పౌరుడిగా ఎదగడానికి మంచి వేదిక ఎన్ఎస్ఎస్ అని, ఎన్ఎస్ఎస్ లో చేరడం వల్ల వాలంటీర్లు సద్గుణాలను పెంపొందించుకొని దేశ అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ మచ్చా సోమయ్య, కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, యాకన్న, సతీష్, కవిరాజ్, బాబు, నాగేశ్వరరావు, రామ్మూర్తి ఉపాధ్యాయ బృందం బుచ్చిరాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప కుటీర నిర్మాణ పనులకు 2 లక్షల 75వేలు విరాళం..

నరసింహుల పేట సెప్టెంబర్20 ప్రభాతవా

మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి కుటీర నిర్మాణ పనులకు ఇద్దరు భక్తులు 2లక్షల 75వేల చెక్కులను అందించారు. శనివారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ కు చెందిన ఇందిరాగాంధీ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రయివేట్ లిమిటెడ్ అధ్యక్షులు సంకూరి జయప్రకాశ్ 2లక్షలు సీనియర్ పాత్రికేయులు పగిడిమర్రి సూర్యనారాయణ 75వేలు మొత్తం 2లక్షల75వేల చెక్కులను స్థానికుడు ఎనగండ్ల కృష్ణారెడ్డి సమక్షంలో అయ్యప్ప భక్తులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో తాను ఎంతో ఎత్తుకు ఎదిగానని ప్రతి ఒక్క అయ్యప్ప మాలదారులు మండల దీక్షను నియమనిష్టలతో చేస్తే ఆ స్వామి అనుగ్రహం కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా తమ గ్రామం లో నిర్మిస్తున్న కుటీరానికి పెద్ద మనస్సుతో విరాళం అందించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్, మాజీ దేవస్థానం చైర్మన్ బొల్లం రమేష్, మొగల గాని యాదగిరి ఏరనాగి రమేష్, కల్లెడ రమేష్ బండి రమేష్, కల్లెడ మధు ఏనగండ్ల జేన్నయ్య, బొల్లం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## పువ్వులను పూజించే అరుదైన సంప్రదాయం తెలంగాణకే సొంతం

ఇనుగుర్తి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పువ్వులను పూజించే అరుదైన సంప్రదాయం కేవలం తెలంగాణాకే సొంతమని వాగ్దేవి కాన్సెప్ట్ పాఠశాల కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య అన్నారు మండల కేంద్రంలోని వాగ్దేవి



కాన్సెప్ట్ పాఠశాలలో శనివారం బతుకమ్మ ప్రీ ఫెస్టివల్ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు అలాగే మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ కళాశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమం విద్యార్థులు మరియు మహిళా ఉపాధ్యాయులు రంగు రంగుల పువ్వులను సేకరించి చూడ ముచ్చటైన బతుకమ్మలను తయారుచేసి పాఠశాల ప్రాంగణంలో బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ తెలంగాణ సంస్కృతి చాటి చెబుతూ ఆడి పాడారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జయశ్రీ మాట్లాడుతూ నేటితరం పిల్లలకు తెలంగాణలోని పండుగలు వాటి వెనుక ఉన్న సంస్కృతిని భారతీయ సంప్రదాయ విశిష్టతలను విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆశ, హర్షిత, ప్రత్యూష, స్వప్న, వెంకమ్మ, పావని, పద్మ, శిరీష, అప్సర, నవ్య, షహీన్, శిరీష, సులోచన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## బతుకమ్మ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక

నెల్లికుదురు, సెప్టెంబర్ 20, ప్రభాతవా

మండలంలోని నరసింహుల గూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో బతుకమ్మ పండుగను ఉపాధ్యాయులు, విద్యార్థులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి విద్యా



ర్థులకు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు మరియు తెలంగాణలోని మహిళల ఆత్మ గౌరవానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని, ప్రకృతిని మరియు పూలను పూజించే స్వచ్ఛమైన సంస్కృతి తెలంగాణ ప్రాంత సొంతమన్నారు. పండుగను కుటుంబ సభ్యుల మధ్య తోటి మహిళలతో యువతులు బాలికలు కలిసి ఆనందంగా నిర్వహించుకుంటారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు హరినాథ్, బి. శ్రీనివాస్, సుకన్య, రమేష్, వీరేందర్, సంగ శ్రీనివాస్, సయ్యద్, మమత, నవ్య, మోహినమ్మ తదితరులు పాల్గొన్నారు...

## పని భారం తగ్గింపుకై ఛలో హైద్రాబాద్

నెల్లికుదురు, సెప్టెంబర్ 20, ప్రభాత వా

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కస్తూరిబా గాంధీ స్కూల్స్ అండ్ కాలేజీలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది పని భారం తగ్గించాలని యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. శనివారం నెల్లికుదురు కస్తూరిబా స్కూల్స్ లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది పని భారం తగ్గించాలని కోరుతూ ఈనెల 22న చలో స్కూల్ హైద్రాబాద్ ఎడ్యుకేషన్ కమిషనరేట్ (ఎస్పిడి) కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. అనంతరం కస్తూర్బా స్కూల్ సిబ్బందితో కలిసి కరపత్రాన్ని విడుదల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవో నెంబర్ 60 ప్రకారం నాన్ టీచింగ్ సిబ్బందికి వేతనాలు అందించాలని కోరారు. అతి తక్కువ వేతనాలతో అధిక పని చేస్తూ కృంగిపోతున్న కార్మికులను పట్టించుకోరా అని అన్నారు. పెట్టి చాకిరి చేయించుకుంటున్న సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పును ఎందుకు అమలు చేయరని ప్రశ్న వేశారు. అదనపు పని భారంతో ఆరోగ్యాలు దెబ్బతింటున్న సిబ్బందికి పిఎఫ్ ఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. చాలీచాలని జీతాలతో పని చేస్తున్న కార్మికులు కష్టాలు భరించలేక ఉద్యోగాలు వదిలి పారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కస్తూర్బా గాంధీ మోడల్ స్కూల్లో పనిచేస్తున్న పెద్ద ఎత్తున హాజరై సెప్టెంబర్ 22 నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఏరియా కమిటీ అధ్యక్షులు ఎండీ షరీఫ్ తో పాటు శ్రీలత స్వరూప జ్యోతి శ్రీలత సృజన కాంతమ్మ ఉప్పలమ్మ పుల్లమ్మ నీలమ్మ.. తదితరులు పాల్గొన్నారు...



# తొర్రూరు వార్త

## మిని బ్యాంక్ సేవలను అందుబాటులోకి తేవాలి

నెల్లికుదురు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

మిని బ్యాంక్ సేవలను అందుబాటులోకి తేవాలని తొర్రూరు ఏఎంసీ మాజీ వైస్‌చైర్మెన్ జిలుకర యాల్యాద్రి డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ... మండల కేంద్రంలో ఉన్న ఒకే ఒక్కబ్యాంక్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఈ బ్యాంక్ వినియోగదారులతో నిత్యం రద్దీతో ఉండటం వలన చిన్నపాటి ఆర్థిక లావాదేవీల నిమిత్తం బ్యాంక్‌లోకి వెళ్ళి డబ్బులు తీసుకోవాలన్నా, డబ్బులు బ్యాంక్‌లో వేయాలన్నా బ్యాంక్ రద్దీగా ఉండటంతో వినియోగదారుల



ఇబ్బందులకు గురౌతున్నారని, గతంలో మిని బ్యాంక్ ఉండటంతో వినియోగదారులకు ఇబ్బందులు ఉండేవి కావన్నారు. ఇప్పటికైన అధికారులు ఈ విషయాన్ని గుర్తించి తక్షణమే మిని బ్యాంక్ సేవలను అందుబాటులోకి తేవాలని, మరో అదనపు బ్యాంక్ సేవలను మండల ప్రజలకు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ నాయకులు బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సలహా సేవాకేంద్రంను వినియోగించుకోవాలి :

### జడ్జు దామెర ధీరజ్ కుమార్

నెల్లికుదురు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉచిత న్యాయ సలహా సేవాకేంద్రం సేవలను వినియోగించుకుని, ప్రజలు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు సివిల్‌కోర్టు జడ్జు, మండల న్యాయసేవా సంస్థ చైర్మెన్ దామెర ధీరజ్ కుమార్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార మహబూబాద్ సంస్థ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాసంస్థ ఆధ్వర్యంలో న్యాయసేవా సలహా కేంద్రాన్ని జడ్జు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... గ్రామాల్లో న్యాయ సలహా కేంద్రం ద్వారా భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, స్వల్ప తగాదాలతో కోర్టులకు వెళ్ళోద్దని, ప్రజలు చిన్నచిన్న తగాదాల కోసం కోర్టుల చుట్టు తిరిగి ఆర్థికంగా నష్టపోకూడదన్నారు. ఇకనుండి ప్రతిశనివారం సలహా కేంద్రంలో ఒక్క పారలీగల్ వాలంటీర్ ఉదయం 9గంటల నుండి సాయిత్రం 4గంటల వరకు అందుబాటులో ఉండి సలహాలు, సూచనలు అందచేస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ శ్రీను, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అశోక్, ఎంపడిఓ కుమార్, ఎంపిఓ పద్మ, ఎస్సై చిర్ర రమేష్‌బాబు, లాయర్లు రవి తదితరులు పాల్గొన్నారు.



# డైలీ వైజ్ వర్కర్ల సమ్మె కు తుడుం దెబ్బ మద్దతు

*కొత్తగూడ సెప్టెంబర్ 20 ప్రభాత వార్త*

గిరిజన సంక్షేమ శాఖ లో పని చేస్తున్న డైలీ వేజ్ వర్కర్స్ మండల కేంద్రంలో కొనసాగిస్తున్న నిరవధిక సమ్మె కు తుడుం దెబ్బ నాయకులు పూర్తి మద్దతు తెలిపారు. వారు శనివారం సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి గిరిజన సంక్షేమ శాఖ లో డైలీ



వేజ్ వర్కర్స్ గా పని చేస్తున్న వారి శ్రమని ప్రభుత్వం గుర్తించి జీవో నేం 64 ను రద్దు చేయాలని, కలెక్టర్ గెజిట్ ప్రకారమే జీతాలు చెల్లించాలని, డ్యూటీ లో చనిపోతే కారుణ్య నియామకం ధ్వారా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే చెల్నిచాలని, టైం స్కెల్ ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వారి న్యాయమైనా డిమాండ్స్ నీ పరిగ్నణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో డైలీ వేజ్ వర్కర్లు ఇర్ప రాజేష్, గట్టి సమ్మయ్య, చుంచ నారాయణ, సిద్ద బోయిన సారయ్య, వట్టం లచ్చక్క, ముయ్యబోయిన రజీత, వాసం కొమ్మక్క తుడుం దెబ్బ నాయకులు కుంజ నర్సింగ రావు, ఏంపల్లి సతీష్, పూనేం సందీప్ దొర, మల్లెల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారుల ఎన్నికల హామీని నెరవేర్చాలి : ఎం ఆర్ పి ఎస్

*కొత్తగూడ సెప్టెంబర్ 20 ప్రభాత వా*

ఎన్నికల ముందు పెన్షన్ దారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్



ప్రభుత్వం నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ మిడతపల్లి యాదయ్యమాదిగ అన్నారు. శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి సుమన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల విహెచ్పిఎస్ అధ్యక్షుడు తాటి సుదర్శన్ మాట్లాడుతూ!!ఎన్నికల ముందు వృద్ధులు వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులకు అందరికీ పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చిన ప్రకారం పెన్షన్లు పెంచాలి లేనిపక్షంలో!!పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తీగల ప్రేమ్ సాగర్, బాల్య శంకర్, చేయూత పింఛన్దారులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

*కేసముద్రం, సెప్టెంబర్ 20 ప్రభాతవా*

ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజును పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవా పక్వాడ కార్యక్రమాలలో భాగంగా శనివారం సేవ పక్వాడ మండల కన్వీనర్ బోగోజు నాగేశ్వర చారి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని



ఉప్పరపల్లి రోడ్డులో గల ప్రాథమిక పాఠశాలలో పిల్లల ఆట స్థలం శుభ్రం చేయించారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భానుదేవ్ సింగ్ మాట్లాడుతూ ప్రధాని జన్మదినం పురస్కరించుకొని బడుగు బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛభారత్ నిర్వహించి, రూ.6 వేల విలువ గల స్టడీ మెటీరియల్ అందజేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల నరసింహారెడ్డి, మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్, లెంకలపల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీ   న్నారాయణ, జుజ్జురి వీరభద్రాచారి, మంగిశెట్టి నాగయ్య, సింగంశెట్టి మధుకర్, గాంతి వెంకట్ రెడ్డి, కంచ సురేందర్, ఉపాధ్యాయులు మేరీ, ఏ ప్రణీత, ఎస్ అనిత, జ్యోతిశ్రీ, మేరీ వెన్నెల పాల్గొన్నారు.

# గూడూరులో బొడ్డెమ్మల నిమజ్జన వేడుక

*గూడూరు, సెప్టెంబర్ 20, ప్రభాత వార్త*

బొడ్డెమ్మ ఉత్సవాల ముగింపు సందర్భంగా గూడూరులో శనివారం రాత్రి నిమజ్జన వేడుకలను వైభవంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగకు ముందు ఈ బొడ్డెమ్మ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ కాగా ఈ సంవత్సరం కూడా ఈనెల 12 నుండి బొడ్డెమ్మ ఉత్సవాలను ప్రారంభించారు. గూడూరు లోని లక్ష్మీ   న్నారాయణ స్వామి దేవాలయం, సనాతన శివాలయం, భగత్ సింగ్ రోడ్డు, సింధూర్ మార్గ్ తదితర ప్రాంతాలలో యువతులు ముత్తయిదువలు పీట బొడ్డెమ్మలను తయారుచేసి తొమ్మిది రోజులపాటు తీరొక్క పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. చివరి రోజు అయిన శనివారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి బొడ్డెమ్మలను వాహనాలపై అలంకరించి ఆటపాటలతో పట్టణ వీధుల్లో ఊరేగించి సమీపంలోని పాకాల వాగులో అదే రోజు రాత్రి నిమజ్జనం చేశారు. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ఈ నిమజ్జనం వేడుకను ఘనంగా నిర్వహించారు.



# బతుకమ్మ ముందస్తు వేడుకలు

*.కేసముద్రం, సెప్టెంబర్ 20 ప్రభాత వార్త*

మండలం లోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్ లో శనివారం బతుకమ్మ ముందస్తు వేడుకలను కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల దుస్తులు ధరించి బతకమ్మలను చేత పట్టుకొని పాఠశాలకు వచ్చి పాఠశాల ఆవరణలో బతుకమ్మలను ఆడుతూ నృత్యాలు చేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో రావణ వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# విద్యాసంస్థల్లో బతుకమ్మ సందడి

*గూడూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవా*

మ్తండలంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల ప్రాంగణాల్లో శనివారం



బతుకమ్మ వేడుకల సందడి నెలకొంది. ఈనెల 21 నుండి ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించిన నేపథ్యంలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఆయా విద్యాసంస్థలకు చెందిన బాలికలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. సెలవుల ముందు చివరి పని దినం నాడు అందరూ సరదాగా గడిపారు. కొన్ని పాఠశాలల్లో రావణ సంహార కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

# లంబాడీల సభను జయప్రదం చేయండి

*గూడూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త*

ఈనెల 28న మానుకోటలో నిర్వహిస్తున్న లంబాడీల ఆత్మగౌరవ సభ ర్యాలీ, సభను విజయవంతం చేయాలని లంబాడీల జేఏసీ ఉమ్మడి జిల్లా కోకన్వీనర్ అజ్మీర వెంకట్ నాయక్ విజ్ఞప్తి చేశారు. గూడూరులో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లంబాడి బంజారాలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అజ్మీరా వెంకట్ నాయక్ మాట్లాడుతూ లంబాడీల చరిత్ర తెలియని కొంతమంది వారి వ్యక్తిగత స్వార్థం కోసం, రాజకీయ లబ్ధి కోసం ఉద్దేశపూర్వకంగానే లంబాడీలపై దుష్ప్రచారం చేస్తున్నారని, అన్నదమ్ములు లాగా కలిసిమెలిసి ఉన్న లంబాడి, ఆదివాసి గిరిజన సోదరుల మధ్యలో చిచ్చుపెట్టి లేని పోనీ వైరం సృష్టిస్తున్నారని అన్నారు. వారి కుట్రలను తిప్పి కొట్టడానికి ఈనెల 28న నిర్వహిస్తున్న సభకు ప్రతి తండా నుండి లంబాడీలు రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్దెత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎ జిల్లా అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, లంబాడి జేఏసీ నాయకులు భానోతు భాస్కర్, తేజావత్ మంగు, భూక్యా సమ్మిలాల్, బాదావత్ ప్రదీప్, పంతుల్య పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు...

*తొర్రూరు సెప్టెంబర్ 20 ప్రభాతవా*

పట్టణంలోని బీరప్ప నగర్ చివరి రోజు బొడ్డెమ్మ వేడుకలను మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఎప్పుడు అని ఎదురుచూసే ఈ బొడ్డెమ్మ పండుగ బతుకమ్మ పండుగకు తొమ్మిది రోజులు ముందు వస్తుందనీ, బొడ్డమ్మ పండుగను కన్న పిల్లలు మహిళలు సాయంత్రం సమయంలో పుట్ట మట్టిని తీసుకొచ్చి పేర్చి తయారు చేసి ఎర్రమట్టితో అలికి పసుపు కుంకుమ పువ్వులతో అలంకరించి గౌరీదేవి రూపంలో అమ్మవారికి తొమ్మిది రోజులపాటు ఆటపాటలతో, భక్తిశ్రద్ధలతో కోలాహాలతో పాటలతో మహిళలు తమ సంస్కృతి సంప్రదాయాలను తెలిపారు.



# దేవుడి భూములపై లీగల్ ఫైట్ చేయండి

**న్యాయ పోరాటం సరైన రీతిలో ఎందుకు జరగడం లేదు**

**ఎండోమెంటు ప్రభుత్వ ప్లీడర్ల సమావేశం**

**ప్రతి ఆరు నెలలకొక సారి సమావేశం ఏర్పాటు చేసి స్టేటస్ చెప్పాలని ఆదేశం**

**ఎండోమెంటు భూములు కబ్జా చేస్తే పీడీ యాక్టు పెట్టాలి**

**రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి మంత్రి సురేఖ**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

దేవుడి భూములపై లీగల్ ఫైట్ గట్టిగా చేయాలని.. అసలు న్యాయ పోరాటం సరైన రీతిలో ఎందుకు జరగడం లేదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ప్రశ్నించారు. శనివారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి పేషీలో ఎండోమెంటు గవర్నమెంటు ప్లీడర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి సురేఖ మాట్లాడుతూ.. ఎండోమెంటు కేసుల విషయంలో న్యాయవాదులతో ప్రతి ఆరు నెలలకొక సారి సమావేశం పెట్టి స్టేటస్ చెప్పాలని మంత్రి సురేఖ, ఎండోమెంటు శాఖ అధికారులను ఆదేశించారు. దేవుడి భూములు కబ్జా చేస్తే పీడీ యాక్టు పెట్టాల్సిన అవసరం ఉందని మంత్రి నొక్కి చెప్పారు. ఎండోమెంటు ప్లీడర్ల పనితీరుపై మంత్రి సురేఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దేవుడి భూములు కాపాడటంలో ఎందుకు జాప్యం జరుగుతుందని



నిలదీశారు. తన ముందు వాదించినట్టు ఇక్కడ కోర్టులో వాదించలేకపోతున్నారని మంత్రి అడిగారు. ఈ సమావేశంలో ఎండోమెంటు ప్రిన్స్‌పల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, యాదగిరిగుట్ట ఈవో వెంకటరావు, కమిషనర్లు క్రిష్ణ ప్రసాద్, క్రిష్ణవేణి, ఎండోమెంటు శాఖ గవర్నమెంటు ప్లీడర్(జీపీ) బీఎం నాయక్, ఏజీపీ శైలజ, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. దేవుడి భూములు కాపాడటంలో లీగల్ టీం పాత్ర చాలా కీలకమైందని మంత్రి సురేఖ పేర్కొన్నారు. తాను దేవాదాయ శాఖ మంత్రి అయి రెండు సంవత్సరాలు అయిందని... ఇప్పటికీ కేసులు ఏం గెలిచామో తెలియడం లేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే, ఇప్పటివరకు ఎన్ని కేసులు గెలిచామో వివరించాలని చెప్పారు. అసలు కేసుల విషయంలో అప్డేట్ కోసం అడిగితే.. డిపార్టుమెంటులో ఎవరు చెప్ప లేకపోవడం... న్యాయ విభాగం అప్‌డేట్ చేయకపోవడం ఏంటని మంత్రి ప్రశ్నించారు. మన దేవుడి భూములు మనం దక్కించుకోవాలన్నారు. దూరదృష్టితో కేసులు పరిష్కరించుకోవాలన్నారు. ఏ కేసుల మీద న్యాయ పోరాటం చేశారో... వాటిని పరిష్కరించడంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురయ్యాయో మంత్రి సురేఖ న్యాయ వాదులను అడిగారు. అయితే, మంత్రి ప్రశ్నకు సమాధానంగా.. 2002 నుంచి 2025 వరకు 1,500 కేసులు పెండింగులో ఉన్నాయని తెలిపారు. ఈ కాల వ్యవధిలో 543 కోర్టు కేసులను డిస్పోజ్ చేసినట్టు ప్రభుత్వ ప్లీడర్లు వివరించారు. కేసుల్లో పురోగతికి సంబంధించిన అంశాలు, జడ్జిమెంట్ కాపీ ఎండోమెంటు శాఖ సెక్రటరీకి అందజేయాలని సూచించారు. ఎండోమెంటు డిపార్టుమెంటుకు సంబంధించిన కేసుల్లో రిట్ పడిన దగ్గరి నుంచి కేసు పూర్తయ్యేవరకు ఎలా ముందుకు వెళుతున్నది వివరించాలని చెప్పారు. ఎండోమెంటు భూములు కాపాడటంలో వారిదే కీలక పాత్ర గుర్తు చేశారు. ఎండోమెంటు ట్రిబ్యూనల్ అపాయింట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ట్రస్టీలకు సంబంధించిన కేసుల్లో గట్టిగా వాదించాలని మంత్రి నొక్కి చెప్పారు. ఆర్కియాలజీ డిపార్టుమెంటు దగ్గర వివరాలు సేకరించాలని.. ఆ సమాచారంను సాక్ష్యంగా తీసుకోని వెళ్ళాలన్నారు. అందుకోసం ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ నియమించాలని చెప్పారు. దైవ చింతన కల్గిన వ్యక్తులు ఈ పనిలో నిమగ్నమైతే మంచిదని గుర్తు చేశారు. ఇంట్రిమ్ ఆర్డర్స్‌లో పురోగతి విషయంలోనూ మంత్రి, అధికారులు న్యాయ నిపుణులను అడిగారు. వాటిని ఎప్పటికప్పుడు ఎదుర్కొవడానికి ఒక మెకానిజం ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. భూములకు సంబంధించిన అంశాలు, టెంపుల్ ఎంప్లాయిస్ సర్వీసు వ్యవహారాలు కూడా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని మంత్రికి చెప్పగా... అందుకు కావాల్సిన పనులు చేయాలన్నారు. ఎవరైనా సహకరించకపోతే ఎండోమెంటు సెక్రటరీ దృష్టికి తీసుకురావాలన్నారు. దేవుడి భూముల జోలికిస్తే పీడీ యాక్టులు పెట్టేందుకు వెనకాడొద్దని అధికారులకు చెప్పారు. ఎండోమెంటు చట్టం మీద అధికారులకు ట్రెనింగు క్లాసులు నిర్వహించాలని మంత్రి చెప్పారు. జిల్లాకో లీగల్ ఆఫీసర్ ను నియమించాలని అన్నారు. హైకోర్టుకు కూడా లైజన్ ఆఫీసర్ ను నియమించాలని... ఈవోల నుంచి ఒకరు ఉండాలని న్యాయ విభాగ టీం సూచించగా మంత్రి అనుమతించారు.

# విద్యా వ్యవస్థకు పటిష్టమైన చర్యలు

**- ప్రతీ పాఠశాలలో మౌళిక వసతుల ఏర్పాటు**

**- విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల కేటాయింపు**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

విద్యా వ్యవస్థకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ఈసందర్భంగా ప్రతీ పాఠవాలలో మౌళిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, అలాగే విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను కేటాయించడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగిత రాణా తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో విద్యావ్యవస్థ పటిష్టత కొరకు తీసుకుంటున్న చర్యలను హైదరాబాద్ నుండి రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగిత రాణా ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో సమీక్షించారు. జిల్లా నుండి విద్యాశాఖ అధికారి, జిల్లా ఇంచార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్ సంబంధిత శాఖ అధికారులతో పాల్గొన్నారు. విద్యార్థులకు మౌళికవసతుల కల్పనకు ప్రత్యేక



చర్యలు తీసుకుంటున్నామని నివేదించారు. పాఠ్యపుస్తకాలతో పాటు నోట్‌పుస్తకాల పంపిణీ, విద్యార్థులకు యూనిఫామ్ రెండుజతలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు అవసరమైన ఫర్నిచర్ కొరత లేకుండా చర్యలు తీసుకున్నా మన్నారు .నిరంతరం మధ్యహ్న భోజన పథకం పర్యవేక్షించడమే గాక భోజనానికి వినియోగించే కూరగాయలు, గ్రుడ్లు, పప్పు వంటి సామగ్రి నాణ్యతను పరిశీలించడం జరుగుతున్నదన్నారు. లైబ్రరీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, భవిత పాఠశాలల్లో విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. అన్ని పాఠశాలల్లో త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించామన్నారు. కిచెన్‌షెడ్స్, కాంపౌండ్ వాల్‌లను జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద చేపడుతున్నామన్నారు. పాఠశాలల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రతీరోజు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు పాఠశాలలను, అంగన్‌వాడి కేంద్రాలను తప్పనిసరిగా తనిఖీ చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సివిల్ వర్క్స్‌ను పర్యవేక్షిస్తున్నామని, కంప్యూటర్ విద్యకు ప్రాధాన్యత కల్పిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తూ అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థుల నమోదుశాతం పెంచేందుకు చర్యలు తీసుకుంటూ ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగిత రాణా మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యవంతులుగా ఉంటేనే విద్యపై దృష్టి పెడతారని, విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని ప్రతీరోజు అధికారులు పర్యవేక్షిస్తూ ఫోటోలు అప్‌లోడ్ చేయాలన్నారు. 9,10, ఇంటర్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ప్రతీరోజు పకడ్బందీగా అమలు పరచాలన్నారు. ఏ.ఎం.ఓ. శ్రీనివాస్, జిల్లా బాలికల పరిరక్షణ అధికారిణి గౌసియా బేగం, శ్రీకాంత్, నాగరాజు పాల్గొన్నారు.



## భూ సేకరణ ప్రక్రియను సత్వరమే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటాం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

నాగపూర్ నుండి విజయవాడ వరకు నిర్మించనున్న కారిడార్ నిర్మాణంలో పెండింగ్‌లో ఉన్న 12 హెక్టార్ల భూ సేకరణ ప్రక్రియను సత్వరమే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం డా. బి.ఆర్. అంబేడ్కర్ సచివాలయం నుండి భూ సేకర ప్రక్రియపై సీఎస్ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణా రావు నాగపూర్-విజయవాడ కారిడార్, మహాదేవపూర్-కాళేశ్వరం జాతీయ రహదారి వెడల్పుకు అటవీశాఖ భూ కేటాయింపు పురోగతిని సమీక్షి ంచారు. రహదారుల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. జాతీయ రహదారులు ప్రజల రవాణా, ఆర్థికాభివృద్ధికి కీలకమని గుర్తు చేస్తూ, అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డిఅదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్ అండ్ బి డిఈ కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏఓ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలి

**-జడ్పి సీఈవో రామ్‌రెడ్డి**

చెన్నారావుపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే క్రమశిక్షణ నైపుణ్యాన్ని పట్టుదలను అలవర్చుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో రామ్‌రెడ్డి అన్నారు. స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జడ్పిసీఈవో శనివారం పాఠశాలను సందర్శించారు. పాఠశాల నిర్వహణ ఎలా చేస్తున్నారో తెలుసుకున్నారు. అలాగే రిజిస్టర్లు పరిశీలించారు. పాఠశాల విద్యార్థులు సాధించిన విజయాలు ఉత్తీర్ణత శాతం పట్ల సీఈవో సంతోషం వ్యక్తం చేసి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ ఆయా రంగాల్లో జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో ఆదర్శంగా నిలువాలన్నారు. ఇందుకు ఉపాధ్యాయుల పనితీరు, ఉపాధ్యాయుల పట్టుదల ఆదారపడి ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే ఎంతో మంది ప్రతిభావంతులైన విద్యార్థులు ఉంటారన్నారు. అలాంటి వారితో పాటు చదువుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు రెండు ఫ్యాన్లు బహూకరించగా త్వరలోనే సీసీ రోడ్డు నిర్మాణం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్‌ఎం తేజావత్ జయ అధ్యక్షత వహించగా ఇందులో ఉపాధ్యాయులు సునిత, సంతోష్‌కుమార్, బాలాజీరావు, ఉదయ్‌కుమార్, మాధవి, మొగిళి, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ ఉద్యోగ సంఘానికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ గేజేటేడ్ ఉద్యోగ సంఘ పదవీకాలం పూర్తీ కావటంతో ప్రస్తుత సంఘం నూతన సంఘం ఎన్నుకోవటానికి నోటిఫికేషన్ ఇవ్వాలని కోరుతూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంకు వినతిపత్రం అందచేసినట్టు అ సంఘ బాధ్యులు డాక్టర్ ఎస్.సుజాత, డాక్టర్ హబీబుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబందించిన వినతి పత్రాన్ని రిజిస్ట్రార్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్.రాము, కే.శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## తోపనపల్లిలో దోమల మందు పిచికారి

నెక్కొండ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



మండలంలోని తోపనపల్లి గ్రామంలో శనివారం దోమల మందు పిచికారి చేయించినట్లు అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అఖిల్ తెలిపారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ఇటీవలే డెంగ్యూ వ్యాధి నిర్ధారణ అయింది అన్నారు డీఎం అండ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు వ్యాధి వచ్చిన వ్యక్తి ఇంటితోపాటు పరిసర ప్రాంతాల్లో వాడలో దోమల మందు పిచికారి చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో నర్సంపేట సబ్ యూనిట్ మలేరియా అధికారి నంద సూపర్వైజర్ రమాదేవి ఏఎన్ఎం ప్రభ ఆశా కార్యకర్తలు మాధవి, మమత, ఉష తదితరులు పాల్గొన్నారు.

## నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు

దుగ్గొండి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని సీనియర్ శాస్త్రవేత్త కోఆర్డినేటర్ డా. విజయ్‌భాస్కర్ అన్నారు. మండలంలోని నాచినపల్లి, తొగర్రాయి గ్రామాల్లో పత్తి పసుపు పంటల్లో శనివారం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ప్రాంతీయ వ్యవసాయ పరిశోదన వరంగల్ శాస్త్రవేత్తల బృందం ఆధ్వర్యంలో క్షేత్రీయ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు విత్తే ముందు విత్తన శుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రైతు పంటల్లో తెగుల్లు నివారణకు కాపర్‌యాక్సి క్లోరైడ్ మూడు గ్రామాల నీటిలో కలిపి మొక్క మొదలు తడిచేలా పిచాకారి చేయాలన్నారు. కాయ కుల్లు నివారణకు కాపర్ క్లోరైడ్ 30 గ్రాముల, ఒక గ్రాము సైఫోడ్ సైక్లిన్ పది లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. పత్తిలో గులాబి రంగు పురుగు నివారణకు ఎకరానికి ఆరు నుండి 8 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయాలన్నారు. రసం పీల్చు పురుగు నివారణకు వేప నూనె 1500 పీపీఎం ఎకరానికి లీటర్ మందు చొప్పున, అసిపేట్ 300 గ్రాముల చొప్పున, క్లూనిక్ కామైడ్ 50 లీటర్ల చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. పసుపు పంటలో అధిక వర్షాల సమయంలో దుంప కుల్లు, దుంప పుచ్చు ఆశించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. దుంప కుల్ల నివారణకు మొక్క మొదల్లలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. శాస్త్రవేత్తల బృందం డా. రాజ్‌కుమార్, డా. వీరన్న, మాధవి, మండల వ్యవసాయాధికారి మాధవి, ఏఈవో విజయ్, రైతులు మల్లారెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు హిందీ పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



భయాన్ని వీడి విద్యార్థులు జాతీయ బాష హింది పట్ల ఆసక్తిని పెంచుకోవాలని పాపయ్యపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ప్రభాకర్‌రావు అన్నారు. హింది బాష దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ హింది బాషకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆపోహలు, భయం లేకుండా హిందిని నేర్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు హింది ఉపాధ్యాయులను సన్మానించారు. అలాగే ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, వెంకటరమణారావు, హరి, బిక్షపతి, శ్రీనివాస్, షహిదా, తస్లిం, మధుబాబు, అనిత తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో శనివారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ నెల 21 నుండి సెలవులు వస్తున్న నేపథ్యంలో ముందస్తుగా పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు సమిష్టిగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఎల్లాయిగూడెం పాఠశాలలో పాఠశాల హెచ్‌ఎం ఆంగోతు భద్రయ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అలాగే చెన్నారావుపేట జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో హెచ్‌ఎం గోదాదేవి ఆధ్వర్యంలో, బోజర్వు పాఠశాలలో హెచ్‌ఎం ఎం. రవీందర్ ఆధ్వర్యంలో కస్తూర్బా గురుకులంలో ప్రిన్సిపాల్ జ్యోతిల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు సందడి చేశారు. తీరొక్క పూలతో చేసిన బతుకమ్మలు అలరించాయి.

## వాగ్ధానాలు నెరవేర్చడంలో పాలకులు విఫలం

దుగ్గొండి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలు నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్‌కు ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో వెంకటాపురం గ్రామంలో వినతిపత్రం అందజేశారు. వికలాంగులకు, వృద్దులకు, వితంతువులకు పెన్షన్లు పెంచాలని ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి జాతీయ నాయకులు, జిల్లా ఇంచార్జి ఆనందరావు మాదిగ మాట్లాడుతూ వృద్దులకు, వికలాంగులకు, ఒంటి మహిళలకు పెన్షన్లు పెంచుతామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంత వరకు కూడా పెంచలేదన్నారు. ఆసరా పెన్షన్ దారులు పెన్షన్లు మంజూరి చేసి ఆదుకోవాలన్నారు. కొత్త పెన్షన్లు మంజూరి చేయకపోవడం బాదాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు కొలగాని రవి, నాయకులు గొర్కటి రాజ్‌కుమార్, గొర్కటి వంశీ, గంగారపు వంశీ, బొల్లంపల్లి రజిత, గంగారపు నీలమ్మ, బొమ్మకంటి పద్మ, గంగారపు రవి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొమ్మ వ్యాదితో గేదె మృతి

దుగ్గొండి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



దొమ్మ వ్యాదితో గేదె మృతిచెందిన సంఘటన మండలంలోని మర్రిపల్లి గ్రామంలో శనివారం నెలకొంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన బొజ్జరాణి అనే రైతు తన గేదెను ఉదయం వ్యవసాయ బావి వద్దకు తీసుకెళ్లి మేత మేపుకొని ఇంటికి వచ్చిన వెంటనే ఒకే సారి మృతిచెందిందన్నారు. దాని విలువ 50వేలు ఉంటుందన్నారు. బాదిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

చెన్నారావుపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన తోగారు సునీత అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 26చెక్కును శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన రమేష్, చెన్నారావుపేట మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, చెన్నారావుపేట కిషన్ సేల్ అధ్యక్షులు కర్దూరి సంపత్ రెడ్డి, ఊరుగొండ కుమారస్వామి, అమ్మ చిరంజీవి, రమేష్, షేక్ ఇమామ్‌సింగ్, రాబోయిన రాజు, మొగులోజు దామోదర్, మల్లాడి వీరారెడ్డి, ఊరుగొండ చేరాలు, దయ్యాల బాలకోమురు, దయ్యాల రాజాలు, నలమాస శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు..

కాళేశ్వరం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు ముందుగా వేదమంత్రోచ్చరణలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు శ్రీ ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన నిర్వహించారు. వారికి ఉప ప్రధాన అర్చకులు ఫణీంద్రశర్మ స్వామివారి శేష వస్త్రాలతో ఎమ్మెల్యే దంపతులను. ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు వారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోట సమ్మయ్య, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీషర్ట్‌ల అందజేత

మహముత్తారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో నిర్వహిస్తున్న కీ.శే నార మల్ల కిష్టయ్య స్మారక ఐదు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్, జిపిఎల్-2 ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌లో ఆడుతున్న మహాముత్తారం క్రికెట్ టీంకు టీ షర్ట్‌లను మహముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హట్కర్ రాకేష్ స్పాన్సర్ చేసి అందజేశారు. కార్యక్రమంలో వారితో పాటు మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, మహాముత్తారం మాజీ కో-ఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్, మహాముత్తారం మాజీ ఉపసర్పంచ్ వేముల మధూకర్ గౌడ్, రజాకార్, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ

-పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైరిక సాంభశివ రావు

-ములుగుపల్లి పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు

మహాముత్తారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



మహాముత్తారం మండలకేంద్రంలోని గౌతమ్ మోడల్ ప్రైవేట్ పాఠశాలతో పాటు ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు శనివారం అంబరాన్నంటాయి. పాఠశాలలోబతకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థులు సేకరించిన వివిధ రకాల పూలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి తీరొక్క పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి ఒక దగ్గర పేర్చి పాటలు పాడుతూ కోలాటాల మధ్య బతుకమ్మ పాటలు పాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైరిక సాంబశివరావు మాట్లాడుతూ..తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ అని బతుకమ్మ పండుగ మన తెలంగాణ యొక్క విశిష్టతను తెలుపుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. పూలతో బతుకమ్మను పేర్చేది కేవలం తెలంగాణలో మాత్రమే అని, పూలను దేవతలుగా కొలిచే సాంప్రదాయం మనకు ఉందని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ విశిష్టత గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుగుతాయని, ముఖ్యంగా విదేశీయులు సైతం ఇక్కడికి వచ్చి బతుకమ్మ సంబరాలను వీక్షి ంచడం జరుగుతుందని పేర్కొన్నారు. పూలను దేవతలుగా కొలిచే సంస్కృతి ఇందులో దాగి ఉందని పేర్కొన్నారు. బతుకమ్మ పూలు నీటిని శుద్ధి చేస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్, ఏ.అనిల్ నాయక్, సక్కరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, సంఖు చంద్రకళ, పెనుకుల యాదగిరి, జి.సుధాకర్ రెడ్డి, పి.వెంకటేష్, ఆర్ట్ టీచర్ పి.వెంకటేష్, సిఆర్పి బాబు రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొంకల గీతారెడ్డి, నాగరాజు, సంపంగి సదయ్య, రాజయ్య, గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాంచందర్ రెడ్డి ఉన్నారు.

## మదర్ మేరీ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

కాళేశ్వరం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం సెయింట్ మదర్ మేరీ పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేటి నుండి తొమ్మిది రోజులపాటు పలు రకాల పూలతో బతుకమ్మని తయారుచేసి మహిళలంతా కోలాహలంగా జరుపుకునే పూల పండుగను సెయింట్ మదర్ మేరీ పాఠశాలలో బతుకమ్మతో పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో కలిసి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు.

## గర్భిణీలు బలమైన పోషకాహారం తీసుకోవాలి..

-అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మీ

-తాడిచర్లలో పోషణ అభియాన్ కార్యక్రమం

మల్హర్‌రావు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్లలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం మహదేవపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి ఆదేశాల మేరకు ఘనంగా పోషన్ మహ్ కార్యక్రమం నిర్వహించినట్లు సూపర్వైజర్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గర్భిణీ స్త్రీలు, బాలింతలు బలమైన పోషక ఆహారం తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పోషకాహారం గురించి తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ముందస్తు బతకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జయప్రద, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు కస్తూరిభా విద్యార్థిని ఎంపిక

-విద్యార్థినిని అభినందించిన ప్రిన్సిపాల్ చల్ల సునీత

కాటారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీకి ఎంపికైన కేజీబీవీ విద్యార్థినీఎంపికైనట్లు కస్తూరిభా ప్రిన్సిపాల్ చల్ల సునీత శనివారం తెలిపారు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 18న జరిగినటువంటి జిల్లా స్థాయి కబడ్డీ సబ్ జూనియర్ సెలెక్షన్స్ లో కేజీబీవీ కాటారం విద్యార్థినీ మంగాయి.నాగేశ్వరి సెలెక్ట్ కావడం జరిగిందన్నారు. ఈ క్రీడాకారిణి 25నుండి 28వ తేదీ వరకు నిజామాబాద్‌లో జరగబోయే రాష్ట్ర స్థాయిలో ఆడనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ చల్ల సునీత తెలియజేశారు. ఎంపికైన విద్యార్థిని నాగేశ్వరిని పీఈటీ రాజేశ్వరిని ప్రిన్సిపాల్ చల్ల సునీత అభినందించారు.

## కస్తూరిభాలో స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్

కాటారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



కాటారం మండలంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కస్తూరిభా హాస్టల్లో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక పర్యవేక్షణలో శనివారం స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా బాలికలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. వైద్య శిబిరంలో సికిల్ స్క్రీనింగ్ బాలికలో ఉన్న రక్తహీనత గురించి తెలుసుకోవడానికి బాలికలకు హెచ్‌బి (హిమోగ్లోబిన్ ) రక్త పరీక్షలు నిర్వహించారు. బాలికలకు రక్తహీనత ఉన్నట్లయితే వారిలో ఎదుగుదల ఆగిపోతుందని, ఆకలి మందగిస్తుందని, చదువులో చురుకుగా ఉండలేక పోతారన్నారు. ఊరికే ఆయాసంగా ఉంటారని, కళ్ళు తిరిగి పడిపోతూ ఉంటారన్నారు. రక్తహీనత వల్ల పౌష్టికాహారం రూపం కూడా గుర్తించవచ్చని, పౌష్టికాహారం లోపం ఉన్నట్లయితే బాలికలకు, స్త్రీలకు రక్తహీనత ఏర్పడుతుందన్నారు. రక్తహీనత వల్ల వాపులు కూడా వస్తాయని, కావున స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం స్త్రీలకు అన్ని వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం అన్ని వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించడం వారికి సరియైనటువంటి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటికి సంబంధించి, గొంతుకు సంబంధించి, చెవులకు సంబంధించి, రక్తహీనతకు సంబంధించి బిపి, షుగర్, థైరాడ్, క్యాన్సర్ మొదలైన వ్యాధుల గురించి అందరికీ అవగాహన కల్పించి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యవరంగహాస్టల్లోని బాలికలకు పర్సనల్ హైజిన్ వ్యక్తిగత పరిశుభ్ర మరియు సీజనల్ వ్యాధుల పట్ల పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించనైనదని అన్నారు. ఆరోగ్య శిబిరంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్ శ్యామల, కస్తూరిబా ప్రిన్సిపల్ చల్ల సునీత, ఏఎన్ఎం లక్ష్మి, ఆశా కార్యకర్తలు లత, స్వరూప రాణి, ఉపాధ్యాయ సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో డిటిఎఫ్ ముందంజ

-పెండింగ్ బిల్లులను చెల్లించి పిఆర్సీని వెంటనే అమలు చేయాలి

-డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి

మహాముత్తారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో డిటిఎఫ్ ఎప్పుడూ కూడా ముందు వరుసలో ఉంటుందని డిటిఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి అన్నారు. మహాముత్తారం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డిటిఎఫ్) మండల శాఖ సమావేశాన్ని మండల పరిషత్ సమావేశం హాల్లో మండల కమిటీ అధ్యక్షులు జాలోత్ రాంసింగ్ అధ్యక్షతన నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ కార్యదర్శి నివేదికను సమావేశంలో అందించారు. సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో డిటిఎఫ్ ఎప్పుడూ కూడా ముందు వరుసలో ఉంటుందని, ఉపాధ్యాయుల హక్కుల రక్షణ, విద్యా రంగంలో ప్రభుత్వము అవలంభిస్తున్న వ్యతిరేక ధోరణులపై ఎప్పటికప్పుడుఉద్యమ నిర్ణయాలు తీసుకుంటుందని, అందులో భాగంగా ప్రస్తుత ప్రభుత్వం టీసీ గణన సర్వే చేసినందుకు గాను ఎన్యుమరేటర్లుగా బాధ్యత తీసుకున్న ఉపాధ్యాయులకు ఇప్పటివరకు పారితోషికం అందకపోవడం చాలా విచారకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రెమ్యూనరేషన్ వెంటనే విడుదల చేయాలని, 2016-17 సంవత్సరములో వేసవికాలంలో విద్యార్థిని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించినందుకు గాను సంబంధిత ఉపాధ్యాయులకు ఈయల్స్ తదితర బిల్లులు చెల్లించలేదని, వెంటనే ఇట్టి విషయం పట్ల స్పందించి తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. పెండింగ్ బిల్లుల అంశంలో ప్రతినెల 700కోట్లు విడుదల చేస్తామన్న ప్రభుత్వం ఎందుకో మాట మార్చిందని, వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని, పిఆర్సిని వెంటనే ప్రకటించి అమలుపరచాలని డిమాండ్ చేశారు. సమావేశమునకు మండల ఉపాధ్యక్షులు గజ్జి భాస్కర్, జి భాగ్యలక్ష్మి, ఎండి షరీఫ్, మామిడి తిరుపతి, కార్యదర్శులు అపర్ణ, ప్రవీణ్, జిల్లా కౌన్సిలర్స్ హట్కర్ దేవి సింగ్, డి. రత్నకుమారి, ఆలం మల్లేష్, జోనల్ బాధ్యులు సిహెచ్.ప్రభాకర్, ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటేష్, మండల కమిటీ సభ్యులు సంపత్, మమత, శ్రీశైలం, భూక్య అనిల్, అజ్మీర శారధ, రజని, రాజేంద్రన్, బానోత్ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీల ఐక్యత, ఆడపిల్లల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ

-గురుకుల కళశాల ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్

-గిరిజన బాలుర గురుకులంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు..

కాటారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గిరిజన గురుకుల బాలుర కళాశాలలో శనివారం ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ హెచ్.రాజేందర్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తలిదండ్రులు పాల్గొని చాలా ఉత్సాహంగా ఆనందోత్సాహలతో కోలాహలంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన అత్యంత ప్రాచుర్యం పొందిన పూల పండుగ బతుకమ్మ అని అన్నారు. బతుకమ్మ అంటే జీవించే తల్లి లేదా జీవనానికి మూలమైన తల్లి అని అన్నారు. ఆశ్వయుజ మాస శుక్ల పక్షం ప్రారంభమై దసరా పండుగ ముందు రోజు వరకు 9 రోజుల పాటు జరుపుకుంటారని తెలిపారు. స్త్రీలు ముఖ్యంగా ఆడపిల్లలు, పసుపు రంగు చీరలు ధరించి పూలతో బతుకమ్మను తయారు చేస్తారన్నారు. గడ్డిపూలు, గునుగు పువ్వు, తంగేడు, బంతి, గున్నెపువ్వు మొదలైన రకాల పూలను వాడతారన్నారు. పూలను చక్రాకారంలో, పొరలుగా పేర్చి గోపురాకారంలో బతుకమ్మను తయారు చేస్తారన్నారు. స్త్రీల ఐక్యత, ఆడపిల్లల ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. ప్రకృతితో అనుబంధం, పూల పూజ, తల్లి గౌరవం, కుటుంబ సుఖసమృద్ధి కోసం, అన్నదాతలైన రైతుల పంట బాగుండాలని ప్రార్థిస్తూ జరుపుకునే పండుగ అని కళాశాల ప్రిన్సిపాల్ కొనియాడారు. విద్యార్థుల తల్లిదండ్రులు అయిన దుర్గం చిలకమ్మ , కొలుగూరి స్వప్న, అసంపల్లి కవిత, దుర్గం స్వరూప, హట్కర్ తిరుపతి, నాగునూరి రాజబాపు, పిట్టల రాజేందర్, ఎర్నేని పరమేష్, ప్రిన్సిపాల్ రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, డిప్యూటీవార్డెన్ బలరాములు, అధ్యాపకులు నాగమణి, స్వప్న, సంపత్, సంతోష్, కృష్ణమాచారి గోపాలకృష్ణ, పాల్గొన్నారు.

## బిట్స్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

భూపాలపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో ముందస్తుగా బతుకమ్మ మరియు దసరా పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తెలంగాణ ఆడపడుచుల పండుగ అయిన బతుకమ్మను తీరక పూలతో పేర్చి గౌరమ్మను ప్రతిష్టించి, పూజించి ఉత్స వాలను ప్రారంభించారు. ముందుగా ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస చారి బతుకమ్మ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణకు తలమానికంగా ఉన్నటువంటి బతుకమ్మ పండుగను మన పాఠశాలలో నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని, పూలను పూజించడం గొప్ప సాంప్రదాయం తెలంగాణ ప్రాంతానికి మాత్రమే ఉందని తెలియజేశారు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగుస్తాయని, అనంతరం విజయదశమి పండుగ నిర్వహించుకుంటామని తెలియజేశారు. ఈ బతుకమ్మ మరియు దసరా పండుగలు ప్రతి కుటుంబంలో ఆనందాలు నింపాలని వారికి ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు సిద్ధించాలని ఈ బాలాజీ విద్యాసంస్థల తరఫున తల్లిదండ్రులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు తీరొక పూలతో బతుకమ్మలు పేర్చుకొని వచ్చి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కన్నుల పండుగగా నిర్వహించి, బతుకమ్మ పాటలతో పాఠశాల ప్రాంగణము మార్మోగిపోయింది. అనంతరం రావణ దహనంతో విజయదశమి వేడుకలను నిర్వహించి వేడుకలను ముగించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

## మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా

భూపాలపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

వికలాంగుల వృద్ధులు వితంతువుల చేయూత పింఛన్ దారుల పింఛన్లు పెంచుకుంటే రేవంత్ రెడ్డి సర్కార్ తగు మూల్యం చెల్లించుకోక తప్పదనీ హెచ్చరిస్తూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో మున్సి పల్ కార్యాలయం ముందు శనివారం ధర్నా చేపట్టారు. భూపాలపల్లి టౌన్ ఇన్చార్జి దోర్నాల భరత్ మాదిగ ఆధ్వర్యంలో భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమాన్ని మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా మడిపల్లి శ్యాంబాబు మాదిగ మాట్లాడుతూ ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/ ఇతర ఆసరా పెన్షన్స్ 4000/ తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/ లు వెంటనే ఇవ్వాలి. హామీ ఇచ్చిన తేదీ నుండి బకాయిలతో సహా చెల్లించాలి. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్నా కొత్త పెన్షన్ దారులందరికి దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి మంజూరు చేయాలి. ఎన్నికల హామీ ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో మరియు సంస్థలలో సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం నాలుగు శాతం ఉద్యోగాల భర్తీ చేయాలి. వికలాంగులు రోస్టర్లు 10లోపు సవరించాలి. ఎస్ ఆర్ డి జీవోను తక్షణమే ఇవ్వాలి. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలి క్యారీ ఫార్వర్డ్ చేసిన ఉద్యోగాలకు భర్తీ చేయాలి. ఎన్నికల హామీ ప్రకారం అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి. ఆర్టీసీలో నాలుగు శాతం బ్యాక్లాగ్ ఉద్యోగాలు భక్తి చేయాలి ఆర్టీసీ వ్యాపార సముదాయంలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలి వికలాంగుల పిల్లలకు కార్పొరేట్ స్కూల్లో మరియు కాలేజీలలో ఉచిత ప్రవేశాలు కల్పించారని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయాల మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేంద్ర ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మంద కిరణ్ మాదిగ, వికలాంగుల హక్కుల పోటో సమితి నాయకులు పొన్నం వెంకటేష్ ,కన్నూరి రాజేందర్ , బోడికల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం,ఎమ్మెల్యే దిష్టి బొమ్మలకు శవయాత్ర నిర్వహించిన బిఆర్ఎస్

భూపాలపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దిష్టిబొమ్మలను టిఆర్ఎస్ పార్టీ నాయకులు శవయాత్ర నిర్వహించి దగ్ధం చేశారు. అక్రమ ఇసుక రవాణాను ప్రోత్స హిస్తూనే కాంగ్రెస్ ఏమ్మెల్యే సొంత పార్టీ నాయకులతో రోడ్డు మీద ధర్నా నిర్వహించి, అధికారులను బాధ్యులను చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మా గ్రామం, మా మండలం, మా వనరులు అంటూ ఎనలేని సవతి ప్రేమ వలకపోస్తూ చేసిన ధర్నా కార్యక్రమం తరువాత మొదటి నుండి ఇసుక అక్రమ రవాణా పై ఇసుక దోపిడీ అరికట్టాలని నిరసన కార్యక్రమాలు చేపట్టిన బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రాబందు అంటూ,ఇసుక మాఫియా డాన్ అంటూ పిచ్చి ప్రేలాపనలు చేస్తూ, దిష్టి బొమ్మ దహన కార్యక్రమానికి పిలుపునిచ్చిన టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేసిన వాక్యలను ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టి బొమ్మ దహన కార్యక్రమానికి పిలుపునిస్తే పోలీస్ అధికారులు ముందస్తు అరెస్ట్ చేయగా శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు భూపాలపల్లి 5 ఇంక్లైన్ చౌరస్తా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ముందు సీఎం రేవంత్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దిష్టి బొమ్మలకు శవ యాత్ర నిర్వహించి, దహన సంస్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో సీఎం సహాయ నిధి

**ఆపద్బాంధవునిలా ఆదుకుంటుంది**

**పేద, నిరుపేదలకు సీఎం సహాయ నిధి**

**ఎంతో అండగా నిలుస్తోంది..**

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో భూపాలపల్లి**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

భూపాలపల్లి, సెప్టెంబర్20, ప్రభాతవార్త



ఆపదలో సీఎం సహాయ నిధి ఆపద్బాంధవునిలా ఆదుకుంటుందని, అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి పట్టణం, భూపాలపల్లి మండలం, గణపురం, రేగొండ మరియు కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 167 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూ. 55,18,500/ విలువైన చెక్కులను భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, గణపురం, రేగొండ రైతు వేదికలల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. చెక్కుల పంపిణీ అనంతరం ఆయా చోట్ల ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు, ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేద, నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే అన్నారు. మానవతా దృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని, బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు...... టేకుమట్లలో ఉద్రిక్త వాతావరణం...... బిఆర్ఎస్ నిరసనను భగ్నం చేసిన పోలీసులు...... కాంగ్రెస్ నాయకుల హౌస్ అరెస్టులు.

టేకుమట్ల సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో బి ఆర్ ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు రెండు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయని విషయం తెలుసుకున్న పోలీసులు కాంగ్రెస్ నాయకుల ను హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా టేకుమట్లలో శనివారం కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్నారనే విశ్వాసనీయ సమాచారం మేరకు శనివారం ఉదయం తెల్లవారుజామున బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ తో పాటు ముఖ్య నాయకులందరినీ స్థానిక ఎస్ ఐ దాసరి సుధాకర్ ఆధ్వర్యంలో ముందస్తు అరెస్టులు చేశారు. విషయం తెలుసుకున్న మరికొంతమంది బిఆర్ఎస్ శ్రేణులు ఎలాగైనా నిరసన కార్యక్రమాన్ని పూర్తి చేసి తీరాలనే ఉద్దేశంతో ఉన్నారని సమాచారంతో మండల కేంద్రంలోని చౌరస్తాలో పోలీస్ పహారా నిర్వహించారు. శుక్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ అక్రమ ఇసుక రవాణా ధర్నా రాస్తారోకోను ఉద్దేశించి ఎట్లాగైనా నిరసన కార్యక్రమం చేయాలని ఉద్దేశంతో మరికొందరు బి ఆర్ ఎస్ శ్రేణులు టేకుమట్ల చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, నినాదాలు చేస్తూ ప్రధాన రహదారి పైకి వచ్చారు. అది గమనించిన పోలీసులు నిరసన కార్యక్రమం చేయకుండా అడ్డుకొని, వారు నిరసన కార్యక్రమాన్ని భగ్నం చేశారు. వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ బందెల స్నేహలత నరేష్, టేకుమట్ల మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు,వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, సోమనాపల్లి మాజీ సర్పంచ్ ఉద్యమారీ మహేష్ యాదవ్, దుబ్యాల మాజీ సర్పంచ్ బిళ్ళ కంటి ఉమేందర్రావు, బి ఆర్ఎస్ పార్టీ యూత్ విభాగం మండల అధ్యక్షులు ఎండి అక్రమ్, మారం లింగారెడ్డి, గువ్వాడ లక్ష్మణ్, ఏం పేడు మాజీ సర్పంచ్ కొలిపాక రాజయ్య, వెల్లంపల్లి మాజీ సర్పంచ్ ఒరుగంటి సధాకర్ గౌడ్, కుందనపల్లి మాజీ సర్పంచ్ పొన్నం కోమల చంద్రయ్య, బి ఆర్ఎస్ యూత్ నాయకులు మచ్చ శ్రీకాంత్, గిరవెన భాస్కర్, టేకుమట్ల మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి, టిఆర్ఎస్ మండల నాయకులు సాద మహేందర్, వాసాల రవి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ్మ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మల ను అందంగా పేర్చి అలంకరించారు. అనంతరం స్థానిక నమాజ్ చెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. వేడుకలు పురస్కరించుకొని విద్యార్థుల ఆటపాట పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందంతోపాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. దారి పొడవునా బతుకమ్మ పాటల కోలాటాలతో విద్యార్థినిలు తరలి వెళ్లారు.